www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 5 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 09 , పేజీలు : 12 వెల:రూ.5/-



## గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంధిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు, హాన్మంతుని గుడి లేని గ్రామం లేదు అనే నానుడి ఉండేది

- మంత్రి పొన్నం ప్రభాకర్

**గాంధీ భవన్ హైదరాబాద్ వెలుతురు జూన్ 04:** పిసిసి అధ్యక్షులు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు ప్రభుత్వం తరపున ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం కొరకు ముఖాముఖి కార్యక్రమం పున ప్రారంభం

# విజయోత్సాహంలో ఘోర విషాదం

- ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి
- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
- ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు
- భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
- కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు
- బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం



18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట



**బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**


**మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పన పరిహారం**



**బెంగళూరు ఘటన దురదృష్టకరం**

**క్షతగాత్రులకు సిఎం సిద్దరమాయ్య పరామర్శ**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం**



**బెంగళూరు,జూన్4( వెలుతురు):** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి

## జూలై21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ,జూన్4( వెలుతురు):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ జరుగుతాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజూ బుధవారం విలేకరులకు తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ– ఈ తేదీలను సిఫార్సు చేసిందని,ఈ



# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

- నేటి క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం
- ఉద్యోగ సంఘాల జేపీసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 04:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి

# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
- లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం,జూన్4( వెలుతురు):** ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు–ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా

## కేబినెట్ గేట్ టూ గైడ్ కోసం కాకుండా ప్రజా సమస్యలపై చర్చ జరగాలి

- గతంలో 10 శాతం ఉన్న బీ ట్యాక్స్ 20 శాతానికి పెరిగింది
- కాలేజీలు మూతపడుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయరా?
- రీయింబర్మెంట్ రాక విద్యార్థులను యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయి
- బంగారం తాకట్టు పెట్టీ పిల్లల ఫీజులు కడుతున్న తల్లి తండ్రులు
- 42 శాతం బీసీ రిజర్వేషన్ తో లోకల్ బాడీ ఎన్నికల నిర్వహించాలి
- రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వాన్ని ఎండగడుతాం
- కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాదిన్నరవుతున్నా ఎన్నికల హామీలను అమలు చేయరా?
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి

బీ ట్యాక్స్ ఇవ్వకుంటే బిల్లులు ఇవ్వడం లేదని మా దగ్గర కొంత మంది కాంట్రాక్టర్లు మోర పెట్టుకుంటున్నారు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 04:** కాంగ్రెస్ సర్కారు ఏర్పడి ఏడాదిన్నరవుతున్నా, హస్తం నేతలు తెస్తామన్న మార్పు ఎక్కడా కనబడటం లేదు. ఈ ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలనే దానికంటే ఎలా ఎగ్గొట్టాలనే అంశంపైనే లోతైన కసరత్తు చేసింది. అందుకే ఇది హామీల ఎగవేతల సర్కార్ అని పేరుబడింది. నిరుద్యోగులకు మాటిచ్చిన రెండులక్షల ఉద్యోగ ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి, మహిళలకు హామీ ఇచ్చిన నెలకు రూ.రెండున్నర వేల మహాలక్ష్మీ స్కీము, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, అన్నదాతలకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుకూలీలకు ఆత్మీయ భరోసా, పంటలు క్వింటాలుకు రూ.500బోనస్, అంబేద్కర్ అభయ హస్తం, ఇందిరమ్మ ఇళ్లు,

## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు

ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,జూన్4( వెలుతురు):**



## పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

- నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటి సిఎం



**అమరావతి,జూన్4( వెలుతురు):** యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి

# ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

- ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి
- పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన
- ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం
- 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా
- సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.
- 248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే
- పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు
- వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,జూన్4 (వెలుతురు):** ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.




పోలవరం –బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం

## నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

- నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
- జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
- జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు
- కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు

**అమరావతి,జూన్4( వెలుతురు):** ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని



## గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంధిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు, హన్మంతుని గుడి లేని గ్రామం లేదు అనే నానుడి ఉండేది

ప్రజా భవన్ లో ప్రజా సమస్యలకు సంబంధించి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న
పార్టీకి గాంధీ భవన్ దేవాలయం లాంటిది
కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన దేవాలయంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం
కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు గాంధీ భవన్ కి వచ్చి సమస్యలు తెలుపుకోవాలి విజ్ఞప్తి చేస్తున్నా
న భూతో న భవిష్యత్తు తరహాలో కాంగ్రెస్ పాలన
గ్రామాల్లో హనుమంతుడి గుడి లేని ఊరు ఎలా ఉండదో అలానే..ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం ఉండదు
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ ఎస్ నేతలు పిల్లి శాపనార్థాలు పెట్టడం పరిపాటిగా మారింది
బిఆర్ ఎస్ పార్టీలో గొడవలు టీ కప్పులో తుఫాన్ లాంటివి
ఉనికి కోసం బిఆర్ ఎస్ డ్రామాలు
రాజకీయంగా దృష్టి మళ్ళీచేందుకు బిఆర్ ఎస్ ప్రయత్నం
ఘోష్ కమిషన్ కి విచారణకు ఎవరినైనా పిలిచే అవకాశం ఉంది
కేసీఆర్ నీళ్ల లాగా ప్రజాధనం దుర్వినియోగం చేశార
కవిత రాజకీయ ఉనికి కోసమే పోరాటం.
వార్తల కోసమే లేఖలు రాసారు..
కవిత అంశం టీ కప్పు లో తుఫాను లాంటివి.
కేటీఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్ కు అవసరం లేదు.
ఎవరిని పిలవాలనేది కమీషన్ ఇష్టం..
నీళ్లు ఇస్తే సంతోషమే... కానీ నిళ్ళ లా తెలంగాణ ధనాన్ని ధనాన్ని దోచుకున్నారు..
ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసారు.
సత్వర సమస్యల పరిష్కారం కోసం మంత్రుల ముఖాముఖి కార్యక్రమం ఉపయోగపడుతుంది.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు లో కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుంది.
గత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇంధిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు... హన్మంతుని గుడి లేని గ్రామం లేదు అనే నానుడి ఉండేది...
మళ్ళీ అదే నినాదం తో పనిచేస్తున్నాం.

## జూలై21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

మేరకు సమావేశాలను ఖరారు చేశామని ఆయన వివరించారు. ఆపరేషన్ సిందూర్ ఇతర వీషయాలను చర్చించేందుకు వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఏర్పాటు– జరగాలని ప్రతిపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఈ దశలోనే విపక్షాల డిమాండ్ గురించి ఏమి చెప్పకుండా ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను వెల్లడించింది. మరి ప్రతిపక్షాల డిమాండ్ గురించి ఏం చెపుతారు? అని విలేకరులు ప్రశ్నించగా , అన్ని విషయాలను పార్లమెంటరీ నిబంధనల మేరకు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించవచ్చునని మంత్రి జవాబు ఇచ్చారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు.ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు– చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్యా లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

# విజయోత్సాహంలో ఘోర విషాదం

చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్–2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు–న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

### బెంగళూరు ఘటన దురదృష్టకరం

ఆర్సీబీ విజయోత్సవాల్లో విషాద ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. నగర పోలీస్ కమిషనర్తో మాట్లాడానని, ఈ ఘటనలో ఎంతమంది చనిపోయారో ఇప్పుడే చెప్పలేం అన్నారు. అయితే ఇప్పటికే 11మంది చనిపోయారని తెలుస్తోంది . ప్రజలంతా సంయమనంతో ఉండాలి. ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమాన్ని పది నిమిషాల్లోనే ముగించాం. లక్షలాది మంది అభిమానులు వచ్చారు. పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మరోవైపు, చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలో 11మంది మృతిచెందగా.. దాదాపు 50 మంది గాయాలపాలైన విషయం తెలిసిందే. మరోవైపు.. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బౌరింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కర్ణాటక సీఎం సిద్దరామయ్య పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇక ఈ ఘటనపై డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ స్పందించారు. ఈ ఘటనపై ఆయన ప్రజలను క్షమాపణలు కోరారు. అయితే ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారన్నారు. వారిపై పోలీసులు ఎటువంటి లాఠీ ఛార్జ్ చేయలేదని స్పష్టం చేశారు. ఇక ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య ఇంత అని ఆయన చెప్పలేనన్నారు. ఎందుకంటే.. క్షతగాత్రులను వైద్యులు చికిత్స అందిస్తున్నారని.. ఈ నేపథ్యంలో వారిని ప్రశ్నలతో వేధించలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా పోలీసులను మోహరించామని చెప్పారు. కానీ ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇక మంగళవారం జరిగిన ర్యాలీ మాత్రం సజావుగానే సాగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం కేవలం 10 నిమిషాల్లోనే ముగిసిపోయేదన్నారు. కానీ లక్షలాది మంది ఈ ర్యాలీకి విచ్చేశారన్నారు. మరోవైపు ఈ తొక్కిసలాట ఘటనపై ప్రతిపక్ష బీజేపీ.. సిద్దరామయ్య ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు తరలి వస్తారని తెలిసినా.. అందుకు తగ్గ ఏర్పాట్లు– చేయక పోవడం వల్లే ఈ ఘటన చోటు– చేసుకుందని బీజేపీ నేతలు ఆరోపించారు.

### బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు– మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. ఈ వేడుకలకు మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడియం సామర్థం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

# కేబినెట్ గేట్ టూ గైడ్ కోసం కాకుండాప్రజా సమస్యలపై చర్చ జరగాలి



ఆటోడ్రైవర్లకు ఏటా రూ.12 వేలు, చేయూత స్కీము కింద పెన్షన్ల పెంపు, విద్యార్థులకు రూ.ఐదు లక్షల విద్యాభరోసా కార్డు, ప్రభుత్వ ఉద్యోగుకు పెండింగులో ఉన్న డి.ఏ.ల చెల్లింపు, ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం వంటి హామీలన్నీ అమలు చేసే ఆలోచన సర్కారుకు ఉన్నట్టు లేదు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుతున్నా వీటి అమలుపై ప్రభుత్వం నుంచి సానుకూలత కనిపించడం లేదు.

**ఏడాదిన్నర కాలంగా రైతులను నిలువునా దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్**

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని ఆరు గ్యారంటీల్లో రెండవది, రైతు భరోసా పథకం ... ఈ స్కీము కింద రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా రూ.15వేలు చొప్పున పంట పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఆర్థిక సాయం ఇస్తామని చెప్పారు. ఈ రైతు భరోసా స్కీము కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వలేమని, రూ.12వేలే ఇసస్తామని ప్రభుత్వం గత జనవరిలో రిపబ్లిక్ డే రోజున ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు నాలుగు ఎకరాల లోపు మాత్రమే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. రబీ సీజను ముగిసి ఖరీఫ్ సీజను వచ్చింది. అయినా రైతు భరోసా నిధులు ఇంకా పెండింగులోనే. గత ఏడాది కూడా ఖరీఫ్ సీజను రైతు భరోసాను ఎగ్గొట్టారు. రబీ సీజనుకు సంబంధించి మిగిలిన సగం మంది రైతులకు ఇవ్వాల్సిన డబ్బులతో పాటు గత ఖరీఫ్ సీజను ఎగ్గొట్టిన రైతు భరోసా డబ్బులు, ఇపుడు వచ్చే ఖరీఫ్ సీజను డబ్బులు అన్నీ కలిపి ఇచ్చేలా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోవాలి. పంట సాగుపెట్టుబడి సాయం కోసం రైతులు ప్రవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే.

**రైతు కూలీలకు మంత్రులు ఇచ్చిన హామీకే గ్యారంటీ లేకపోతే ఎలా వారికి ఆత్మీయ భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?**

రైతు కూలీలకు ఆర్థిక సాయం కోసం రూ.900 కోట్లు కేటాయిస్తున్నాం. మొత్తం 15 లక్షల మందికి సాయం అందిస్తామని గత ఏడాది డిసెంబరులోనే మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి ప్రకటించారు. ఏటా రూ.12వేలు ... రెండు దఫాలుగా ఆరు నెలలకోసారి రూ.ఆరు వేల చొప్పున రైతు కూలీల ఖాతాల్లో జమచేస్తామని రిపబ్లిక్ డే సందర్భంగా చెప్పారు. మరి నాలుగు నెలలైనా ఆత్మీయ భరోసా స్కీము అమలు కావడం లేదు. 'వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు' ఇస్తామన్న ఆత్మీయ భరోసా స్కీము కింద లబ్ధిదారుల ఎంపిక ఏమైంది. ఎంత మంది కూలీలు ఉంటే ఎంత మందికి ప్రభుత్వం ఈ స్కీమును అమలు చేయాలనుకుంటోందో ఈ క్యాబినెటు మీటింగులో స్పష్టత ఇవ్వాలి.

**రైతులందరి రుణాలు మాఫీ కాలేదు,మాఫీ అయింది 65 శాతానికే, ఇంకా 35 శాతానికి మొండిచేయి**

ప్రభుత్వం నాలుగు విడతల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. ఈ లెక్కన ఇంకా 16.65 లక్షల మంది రైతులకు రూ.10,384 కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉన్నది. లక్షల మంది రైతులకు రూ.వేల కోట్లు పెండింగ్లో ఉండగా రుణమాఫీ పూర్తయినట్టు ఎలా అవుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్రెడ్డి చివరి విడత రుణమాఫీ పూర్తి చేసినట్టు చెప్పడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ చేయాల్సింది రూ.31వేల కోట్లు కాగా రూ.20 వేల 616 కోట్లు మాఫీ చేసి ... మొత్తం పూర్తయిందని ప్రకటించడం అన్నదాతలను మోసం చేయడమే.

**కాంగ్రెసును ఆదుకున్న మహిళలకు ఆర్థిక సాయం చేసే మహాలక్ష్మీ స్కీము అమలుకు క్యాబినెటు గైడ్ లైన్స్ రూపొందించాలి**

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని ఆరు గ్యారంటీల్లో మొదటిది 1. మహాలక్ష్మీ పథకం ... ఇందులోనూ మొదటి హామీ ... మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం ... కాంగ్రెసును గెలిపించిందే మహిళలు ... అలాంటి మహిళలకు అభయ హస్తం ఇవ్వాల్సిన కాంగ్రెసు ఇపుడు మోసం చేస్తూ మొండిచెయ్యి ఇచ్చింది. తెలంగాణలో పేద మహిళల కోసం నెలకు రెండున్నర వేలు ఆర్థిక సహాయం చేయడానికి మహాలక్ష్మీ పథకం కింద ఏటా రూ.14 వేల కోట్లు అవసరమని అంచనా. మరి ఈ మహాలక్ష్మీ పథకం అమలుపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి.

**చేయూత పెన్షను మొత్తాన్ని పెంచడంపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి.**

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని ఆరో గ్యారంటీ ... చేయూత పథకం ... గత ప్రభుత్వం ఆసరా పేరుతో అమలు చేసిన సామాజిక పెన్షన్ల స్కీమును కాంగ్రెస్ సర్కారు ఇపుడు చేయూత పేరుతో అమలు చేస్తోంది. ఈ పథకం కింద బీఆర్ఎస్ సర్కారు నెలకు రూ.రెండు వేల చొప్పున పెన్షను ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఆ పింఛను మొత్తాన్ని రూ.నాలుగు వేలకు పెంచుతామని, వికలాంగులకు ఇస్తున్న నెలకు రూ.నాలుగు వేల మొత్తాన్ని రూ.ఆరు వేలకు పెంచుతామని అభయహస్తం ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుతున్నా, ఇప్పటికీ పెన్షను మొత్తం పెంపుపై కాంగ్రెస్ సర్కారు కసరత్తు చేయకపోవడం పేదలను మోసం చేయడమే. దీనిపై తక్షణమే క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారీగా లబ్ధిదారుల ఎంపికకు గైడ్ లైన్స్ ఖరారు చేయాలి.**

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని నాలుగో గ్యారంటీ ... ఇందిరమ్మ ఇళ్లు ... ఈ పథకం కింద ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు 3,500 ఇండ్ల చొప్పున గత ఏడాది నాలుగున్నర లక్షల గృహాలను నిర్మిస్తామని ప్రభుత్వం 2024 బడ్జెట్ ప్రసంగంలో చెప్పి ఏడాది దాటింది. 2025 బడ్జెటను కూడా అసెంబ్లీ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద ఇండ్లు లేనివారందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని, ఒక్కో ఇంటికి రూ.ఐదు లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ సర్కార్ తొలి దశలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించి ఇస్తామని, రెండో దశలో స్థలం లేనివారికి స్థలం ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పింది. ఇందులో భాగంగా తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తామని, రూ.ఐదు లక్షలను ఒకేసారి కాకుండా నాలుగు దశల్లో ఇస్తామని తెలిపింది. కానీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని (2024 మార్చి 11న) ప్రారంభించి ఏడాది దాటినా, తొలి విడతలో ఇవ్వాల్సిన 4.5 లక్షల ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారిలో కొందరు లబ్ధిదారులకు మొదటి, రెండో విడత వాయిదాల కింద సుమారు రూ.55 కోట్లు మాత్రమే విడుదల చేసింది. మొత్తం 4.5 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు అవసరమవుతాయి. అందులో దాదాపు రూ.ఆరు వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయడం, నిధుల మంజూరుపై క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోవాలి. రేవంత్ సర్కారు తీరు చూస్తుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకం విషయంలో కేసిఆర్ ప్రభుత్వ బాటలోనే నడుస్తున్నట్టు కనిపిస్తోంది. కేసిఆర్ సర్కారు డబుల్ బెడ్రూమ్ ఇళ్లని ఊరించి పేదలను మోసం చేసింది. ఇపుడు రేవంత్ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇళ్లంటూ దగా చేస్తుందనే అనుమానాలు రాకూడదంటే రేపు జరిగే క్యాబినెటు భేటీలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను పట్టణ, గ్రామీణ ప్రాంత పేదలకు ఎలా నిర్మించి ఇస్తారో, లబ్ధిదారుల ఎంపిక, నిదుల విడుదలపై స్పష్టత ఇవ్వాలి.

**వివిధ వర్గాలకు బాకీ పడిన రూ.వేల కోట్ల బకాయిలను కాంగ్రెస్ సర్కారు వెంటనే చెల్లించాలి**

అన్నదాతలకు రైతు భరోసా, రైతు కూలీలకు ఆత్మీయ భరోసాతో పాటు విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంటు, రోగులు, ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు, ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లు, మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కారు ఆ యా వర్గాలకు అన్యాయం చేస్తోంది. ఫీజు రీఎంబర్స్ మెంటు బకాయిలు చెల్లించకపోవడంతో డిగ్రీ, పిజీ వార్షిక పరీక్షలు ఆలస్యంగా జరగడంతో ఇటు విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు ఇబ్బందుల పాలయ్యారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను పెండింగులో పెట్టడంతో వారంతా అవస్థలు పడుతున్నారు. కంట్రాక్టర్లు, మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో వారంతా అప్పుల్లో కూరుకుపోతున్నారు.

**కాలేజీలు మూతపడుతున్నా ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించరా ఈ స్కీమును ఎత్తేయాలని సర్కార్ యోచిస్తోందా?**

విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు ఆటలాడుకోవడం సరికాదు. గత మూడేళ్లుగా ఫీజు ఎంబర్స్ మెంటును రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ప్రైవేటు కాలేజీలకు చెల్లించకపోవడం ఆ బకాయిలు ఇపుడు రూ. ఏడున్నర వేల కోట్లను దాటాయి. బకాయిలు ఇవ్వకపోవడంతో కాలేజీలు సహకరించని కారణంగా డిగ్రీ, పీజీ వార్షికపరీక్షలు ఆలస్యంగా జరిగాయి. ఇపుడు అడ్మిషన్లు లేక ప్రైవేటుడిగ్రీ, పీజీ కాలేజీలు మూత పడే పరిస్థితి వచ్చింది. విద్యాశాఖను కూడా పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ సమస్యపై క్యాబినెటులో చర్చించి ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ఓ ఇంజనీరింగ్ కాలేజీ కోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో నిర్వహణ సాధ్యంకాక కాలేజీలు మూతపడుతున్నాయి. సమస్య తీవ్ర రూపం దాల్చిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడంతో, అసలు ఫీజు రీఎంబర్స్ మెంట్ స్కీమును ఎత్తేసే ఆలోచనలో ఉన్నట్టు కాలేజీల యాజమన్యాలకు, పేరంట్సుకు అనుమానాలు తలెత్తుతున్నాయి. మరి ఫీజు రీఎంబర్స్ మెంటుపై ప్రభుత్వ వైఖరి ఎంటో, బకాయిలను చెల్లించకుండా పెండింగులో పెట్టడం వెనక మతలబేంటో క్యాబినెటు మీటింగులో అయినా స్పష్టత ఇవ్వాలి.

**మాజీ సర్పంచుల, చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు ఏడాది దాటినా ఇంకా పెండింగులోనే 20 శాతం కమిషన్లు ఇస్తేనా బిల్లులా!**

అసెంబ్లీకి ఎన్నికలు జరిగి బీఆర్ఎస్ సర్కారు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నరవుతోంది. సర్పంచుల పదవీకాలం ముగిసి 16 నెలలు దాటింది. అయినా మాజీ సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇంకా విడుదల కాలేదు. తాము చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఏడాదికి పైగా ఇబ్బందులు పడుతున్న మాజీ సర్పంచులు పలు సందర్భాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. తమ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డి గారిని, గవర్నరు గారిని కూడా కలిసి వినతి పత్రమిచ్చినప్పటికీ ఫలితం లేకపోవడం బాధాకరం. ఇరవై శాతం కమిషన్లు ఇస్తే తప్ప ఆర్థిక శాఖ బిల్లులు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. బహుశా ఈ మాజీ సర్పంచులు 20 శాతం కమిషన్లు ఇచ్చుకోలేక పోవడం వల్లే బిల్లులు విడుదల కావడం లేదేమో అనే అనుమానాలున్నాయి. వెయ్యి కోట్లకు పైగా ఉన్న పెండింగు బిల్లులను క్లియర్ చేసేందుకు 20 శాతం కమిషన్ అంటే రూ.200 కోట్లు ముడుపులు చెల్లించాలేమో. రూ.వందల కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు కూడా పెండింగులో ఉన్నాయి. ఈ చిన్న కాంట్రాక్టర్ల, మాజీ సర్పంచుల బిల్లుల చెల్లింపు అంశంపై క్యాబినెటులో చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

**ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు క్యాబినెటుకు పట్టవా?**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి చైర్మన్గా ఉన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు అందజేసింది. దీనిపై క్యాబినెటులో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.10 వేల కోట్ల బకాయిలను విడుదల చేయడంపై క్యాబినెటు నిర్ణయం తీసుకోవాలి.

**పెంచిన బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి.**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామ పాలనా వ్యవస్థ గాడితప్పింది. సర్పంచ్లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం కాక పేరుకుపోతున్నాయి. గ్రామపంచాయతీల్లో 16 నెలలుగా, మండలాలు, జిల్లా పరిషత్తుల్లో 11 నెలలుగా, మున్సిపాలిటీల్లో నాలుగు నెలలుగా పాలక వర్గాలు లేకపోవడంతో స్థానిక సమస్యలు పరిష్కారంకాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందినందున, తక్షణమే పెంచిన రిజర్వేషన్లను అమలు చేస్తూ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా క్యాబినెటులో చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

## బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- ఆర్ కృష్ణయ్య ఎంపీ, జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం



**హైదరాబాద్ వెలుతురు జూన్ 04:**
బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ గవర్నర్ ఆమోదముద్ర వేయించి జీవో తీసి కట్టుదిట్టమైన భద్రత చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని ఆర్కిష్టయ్య గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 42%రిజర్వేషన్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయకుండా పనికి సంస్థలకు వెళితే ఆమరణ దీక్ష కూడా వెనుకకు తగ్గని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గొర్రె మల్లేష్ యాదవ్, నీలం వెంకటేష్, అల్లంపల్లి రామకోటి, రాజేందర్, అనంతల రామ్మూర్తి గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్ , కోడూరు నరసింహ గౌడ్, మణికంఠ మోడీ రాందేవ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8వ తేదీన చేప ప్రసాదం పంపిణీ పై నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..



**హైదరాబాద్ వెలుతురు జూన్ 04:**
చేప ప్రసాదం పంపిణీ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చేప ప్రసాదం పంపిణీ పై ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కు పలు సూచనలు చేశారు.. చేప ప్రసాదం కోసం 1.5 లక్షల చేప పిల్లలు సిద్ధం చేసిన ఫిషరీస్ కార్పొరేషన్.. చేప ప్రసాదం పంపిణీ లో భారీకెడ్లు ,క్యూ లైన్ లో ఇబ్బందులు ,భద్రత ఏర్పాట్ల పై పోలీసులను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్.. చేప ప్రసాదం కోసం వచ్చే వారికి తాగునీరు ఏర్పాటు చేయాలని , వారికి బోజన వసతి కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నెల 6 వ తేదీ నుండే ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి ఇతర రాష్ట్రాలకు చెందిన వారు వచ్చే అవకాశం ఉండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు-గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.

## స్టేడియం తొక్కిసలాటపై బిజెపి దిగ్భ్రాంతి

- ప్రభుత్వ నిర్లక్ష్యమేకారణమని ఆరోపణ

**బెంగళూరు,జూన్4( వెలుతురు):**
బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై యావత్ దేశం యావత్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అంటూ భాజపా ఆరోపించింది. ప్రభుత్వం ప్రజలకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. సరైన ప్రణాళిక లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అందుకే ఈ ఘోరం జరిగింది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించింది. కాగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా అధిక సంఖ్యలో అభిమానులు చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా గేటు--2 నుంచి దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. అదే సమయంలో ఒక్కసారిగా తోపులాట జరగడంతో పెను ప్రమాదం చోటు- చేసుకుంది. ఈ తొక్కిసలాటలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం! ప్రపంచ పర్యావరణాన్ని కాపాడుదాం!

- జూన్ 05 నుండి జూలై 05 వరకు మాస ఉత్సవాలు జరుపుకుందాం
- ప్లాస్టిక్ బ్రేకప్ అవుదాం!
- ప్రపంచాన్ని ముంచెత్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు.. 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువ!
- ప్రియమైన మిత్రులారా!



**జీడిమెట్ల రవీందర్**



అరిటాకులో అన్నం తిని ఎన్నాళ్లయింది పాతిక ముప్పైయ్యేళ్ల క్రితం వరకూ పండగొచ్చినా పబ్బమొచ్చినా ఎలా తినేవాళ్లు ఓ లేత అరటి ఆకులో.. వేడివేడి అన్నం, వంటకాలు వడ్డించేవారు. కమ్మటి నెయ్యితో ఆ వంటకాల గుబాళింపు.. అన్నం ఆవిరితో కలిసి జిహ్వ లేచొచ్చేది. అరిటాకులోని ఔషధీయ గుణాలు కలగలిసి... అన్నం అమృతంలా ఉండేది. కానీ ఇప్పుడు ఏం జరుగుతోంది ఏ పెళ్లికి వెళ్లినా ప్లాస్టిక్ ప్లేట్లలోనే భోజనాలు! ఉల్లిపొర కాగితంలా ఉండే ప్లాస్టిక్ కప్పులోని గులాబ్ జామ్ పాకం తుస్సుమని మీద పడకుండా జాగ్రత్తగా తినాలి. ఎవరు తోసేస్తారో అన్నం భయంతో ప్లాస్టిక్ గ్లాసులోని నీళ్లను గబాగబా తాగెయ్యాలి. సాయంత్రానికి పంక్షన్హాలు నుంచి ట్రక్కు నిండా ప్లాస్టిక్ వ్యర్థాలువెళ్తుంటే నిట్టూర్చాలి. ఇలా ఇంత వరకూ ప్లాస్టిక్ ను ప్రేమించింది చాలు, ప్లాస్టిక్కు ఇకనైనా బ్రేకప్ చెప్పండి..! జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో 'బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్' అని నినదించండి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు నో చెప్పండి. ఇప్పుడంటే ప్లాస్టిక్ బ్యాగ్లు వచ్చాయి. కానీ నాన్న తరం వరకూ చేతి సంచులు వాడలేదా రోజూ గుడ్డ సంచిలో కూరలు తెచ్చుకోలేదా కిరణా నుంచి బియ్యం వరకూ గోనె సంచుల్లో మూటగట్టి వంటికి తేలేదా అవన్నీ పాత కాలం అలవాట్లు కాదు! ప్రకృతి మీద ప్రేమ! పుట్టిన నేల పది కాలాలు పచ్చగా ఉండాలన్న తపన!! కానీ ఇప్పుడేం జరుగుతోంది డజను అరటిపళ్లు కొని కవర్ ఇవ్వకపోతే కస్సుమంటారు. షాపింగ్కి వెళ్లినప్పుడల్లా ఐదు రూపాయలు పెట్టి ప్లాస్టిక్ కవర్లు కొంటారు. ఇక ప్రయాణాల్లో రెస్టారెంట్లలో కొనే డిస్పోజబులు వాటర్ బాటిళ్లకు లెక్కేలేదు. పాలు, నీళ్లు, కిరాణా, ఆహార పొట్లాలు, మందులు, చివరకు గుళ్లో ప్రసాదాలకు కూడా పాలిథీన్ క్యారీ బ్యాగ్లు ఉండాల్సిందే! రోజులో ఓ గంట కూడా కాలుష్యాన్ని అధిగమించండి అన్న సందేశంతో ప్రపంచ వ్యాప్తంగా ఈ ఏడాది అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను భారత్ నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఒకసారి వాడి పడేసే (డిస్పోజబులు) ప్లాస్టిక్పై విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్రం ఆదేశించింది. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లపై 2016 లోనే దేశమంతా నిషేదం విధించినప్పటికి అమలు చేయడంలో రాష్ట్రాలు విఫలమవుతున్నాయి. తాజాగా జమ్మూ, కాశ్మీర్, మహారాష్ట్రలతో సహా దేశంలో 25 రాష్ట్రాలు కేంద్రపాలిత పాలిథీన్ క్యారీ బ్యాగులనుపూర్తిగానో పరోక్షం గానో నిషేదించాయి. ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయం చూపించలేకపోవడంతో చిన్న వ్యాపారుల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అయితే సంకల్పం గట్టిదైతే ప్లాస్టిక్ నిషేదం అమలు కష్టం కాదని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నరు. వాతావరణ మార్పులవల్ల భూగోళం గడియ గడియకు రోగగ్రస్తమై తన సుస్థిరతను కోల్పోతోంది. ఓ పెను ప్రమాదం మనల్ని అవరించబోతోంది. 1990 సంవత్సరంతో పోలిస్తే గ్రీన్హౌస్ వాయువును ఉత్పత్తి 50% పెరగడం, కాలుష్యభూతం, దాని పర్యావసానంగా భూతావం విపరీతంగా పెరగడం. సహజవనవరుల, భూసార క్షీణత, జలవనరుల లభ్యత తగ్గడం, అటవి విస్తీర్ణం కుచించుకుపోవడంతో వ్యక్తి జంతు సముదాయాల సంఖ్య బాగా తగ్గికొన్ని అంతరించిపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, అతివృష్టి, అనావృష్టి, ఊహించని వైద్య, ఆరోగ్య మానసిక సమస్యలు ప్రపంచ దేశాన్ని ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రకృతి లేనిదే జీవకోటి మనుగడ లేదన్న వాస్తవాన్ని తెలుసుకొని దానికి దగ్గరై సంరక్షణ చర్యలు చేపట్టడం, ప్రకృతితో పూర్తిగా మమేకం కావడం. సుస్థిరవిద్య అభ్యసన మరియు చర్యలను నిజాయితీగా వ్యక్తిగత శ్రద్ధలతో ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా మాత్రమే ఈ పర్యావరణ సమస్యలు పరిష్కరించుకొని, తద్వారా మనల్ని మనం, ధరిత్రిని కాపాడుకోగలం. రండి! మనసారా చేయి చేయి కలపండి!! ప్రకృతిని సంరక్షించి, కాపాడి దానిలో సేదతీరుదాం. భూగోళాన్ని 'సుస్థిర ధరిత్రిని చేద్దాం. హాయిగా జీవిద్దాం. భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిద్దాం. పచ్చని చెట్లు, గలగల పారే సెలయేర్లు, పక్షుల కిలకిల రాగములు, స్వచ్ఛమైన గాలి, కాలనుగుణంగా వచ్చే వర్షాలు ఇవి ప్రకృతి మానవునికై ప్రసాదించిన వరాలు. కానీ మానవుడు ఈ అందమైన ప్రకృతిని తన స్వలాభం కోసం తాత్కాలిక ప్రయోజనాల కొరకు విచక్షణారహితంగా ప్రకృతి వనరులను ఉపయోగిస్తూ నాశనం చేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ సమస్య ఇలాగే కొనసాగించబడినచో మానవుని మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ఇప్పటికైనా మేల్కొని ప్లాస్టిక్ భూతం నుండి మన భూమిని కాపాడుకుందాం. కావున మా యొక్క సంస్థ ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ "మన భూమిని" పర్యావరణ జీవన శైలివైపు మళ్లించే ప్రచారంలో భాగంగా జూన్ 5 తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నుండి మాస ఉత్సవాలను నిర్వహిస్తూ జులై 5 వరకు పర్యావరణ సదస్సులను ఏర్పాటుచేసి విద్యార్థులను, యువకులను, ప్రొఫెసర్లను, మేధావులను, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడం కోసం నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ప్రజలు, పర్యావరణ ప్రేమికులు, ప్రాజాస్వామిక వాదులు, ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక వేత్తలు, విద్యావేత్తలు అన్ని రంగాల వారు అధిక సంఖ్యలో పాల్గొని, తమ తోడ్పాటు ఇస్తూ సదస్సులను విజయవంతం చేసి పర్యావరణ జీవన శైలిలో భాగస్వామ్యం అవ్వాలని ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం పిలుపునిస్తుంది.



***గుజరాత్ రాష్ట్రంలోని భావనగర్ పట్టణానికి దగ్గర్లో ఉన్న కోలియాక్ గ్రామానికి సమీపంలో అరేబియా సముద్రంలో 'నిష్కలంక మహాదేవ ఆలయం'ఉంది.***

ఈ ఆలయ ప్రత్యేకత ఏంటంటే పొద్దున్నే మనం అక్కడికి వెళ్ళామనుకోండి, అప్పటికి అక్కడ గుడి కనిపించదు.
అక్కడ ఆలయం ఉందనడానికి సూచికగా ఓ ధ్వజస్తంభం మాత్రమే కనిపిస్తుంటుంది.
తర్వాత మెల్లగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సముద్రం వెనక్కి వెళ్తూ ఉంటుంది. దాంతో ఆలయం పూర్తిగా కనిపిస్తూ వెళ్ళడానికి మార్గం దొరుకుతుంది. ఇక భక్తులు అక్కడికి నడుచుకుంటూ వెళ్ళి శివ లింగానికి పూజలు చేస్తారు.
ఇలా రాత్రి పదిగంటల వరకూ అక్కడే కాలం గడపొచ్చు.
ఆ సమయం దాటితే మాత్రం అక్కడి నుంచి వెనక్కి వచ్చేయాల్సిందే! ఎందుకంటే మళ్ళీ సముద్రం ముందుకు వచ్చి ఆలయాన్ని నీటముంచుతుంది. అంటే మళ్లీ మర్నాడు మధ్యాహ్నం వరకు ఆలయం కనిపించదన్నమాట!
అదీ అక్కడి విశేషం. ఆలయ ధ్వజస్తంభం ఎత్తు దాదాపు 20 మీటర్లు. అంటే దాదాపు ఆ ఎత్తువరకు నీళ్లు వచ్చేస్తాయి.
కొన్ని వందల ఏళ్ళుగా ఇక్కడ ఇలాగే జరుగుతోందట. ఈ పరమేశ్వర ఆలయాన్ని పాండవులు నిర్మించారన్నది స్థలపురాణ గాథ!
పౌర్ణమి రాత్రి పోటు సమయంలో పదిగంటల వేళ సముద్రం బాగా ముందుకు వచ్చేయడం, మెల్లిగా ఆలయాన్ని తన గర్భంలో దాచేసుకునే దృశ్యం అక్కడి యాత్రికులకు ఎంతో కనువిందు చేస్తుంది.

## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండే కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

వెలుతురు
ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. మున్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది.ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్ధకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

# భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

- దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ,జూన్4( వెలుతురు):**




అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోదీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇ÷-దుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.ఓకెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# కెసిఆర్ పాలన నాటి అభివృద్ధి ఏదీ

## - మాజీమంత్రి వేముల విమర్శలు

**నిజామబాద్,జూన్4( వెలుతురు):**




గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమిలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన అభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు.14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందింది అనడానికి మూడు కొలమానాలు ముఖ్యమని, అవి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ పెరుగుదల, విద్యుత్ వినియోగం అని చెప్పారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యమని అన్నారు. నిత్యం కెసిఆర్‌ను తిట్టి పోయడానికే సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.

# బాలు స్వరం వినని లోగిలి లేదేమో

నెల్లూరు,జూన్4( వెలుతురు):



## ఎస్.ఎస్.సి. ఫలితాలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**

2024–25 ఎస్.ఎస్.సి. ఫలితాలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ విభాగంలో జిల్లాలోని జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.సి. ఫలితాలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ యోగేశ్వర్ (582), ఏల్పుల నరేందర్ (570), కొత్త అనిల్ (560)లు మంచి మార్కులు సాధించారని, జాతీయ స్థాయిలో ఎన్.ఎం.ఎం.ఎస్. ఫలితాలలో జిల్లాలో మొదటి స్థానం, జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, ఉ పాధ్యాయ బృందం కృషి ఎంతో ఉందని అన్నారు. మేధ చారిటబుల్ ట్రస్ట్–హైదరాబాద్ అందిస్తున్న మేధా సంపూర్ణ శిక్షలో భాగంగా 5 సంవత్సరాలకు గాను ఇంటర్మీడియట్ కార్పొరేట్ విద్య, ఎం.బి.బి.ఎస్./ ఐ.ఐ.టి. తదితర డిగ్రీ కోర్సులలో ఉచిత విద్యకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం, సి.ఓ.ఈ. గౌలిదొడ్డికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, చౌదరి, శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది దాముక కమలాకర్, గోవర్ధన్, రాజన్న బుచ్చి లింగయ్య, ప్రకాష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 28 వేల 642 మంది రైతుల ఖాతాలలో

## 325 కోట్ల రూపాయల జమ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 28 వేల 642 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 95 వేల 554 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 325 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 325 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 2 వేల నుండి 4 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 90 లారీల ద్వారా 2 వేల నుండి 3 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

## భూసమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణలతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ

## త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా పైలెట్ మండలంగా ఎంపికైన భీమారం మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక తహశిల్దార్ జ్యోతి, రాంచందర్లతో కలిసి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, తిరస్కరించబడిన దరఖాస్తులకు సంబంధించి వివరాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు అందుబాటులో వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా లౌద్య సూరత్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**


హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్ర భవనంలో గత రెండు రోజుల క్రితం జరిగిన తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన ముఖ్య సమావేశాలు, పదవుల కేటాయింపులపై జరిగిన సదస్సులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన లౌద్య సూరత్ నాయక్ సేవాలాల్ జిల్లా అధ్యక్షునిగా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భుక్య సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో సూరత్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సూరత్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని సేవాలాల్ సేన ప్రజల సమస్యలపై ప్రతి ఒక్క సేవాలాల్ సేన సభ్యులకు అందుబాటులో ఉండి జిల్లా అధ్యక్ష పదవికి న్యాయం చేకూర్చాలని నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సంజీవ్ నాయక్ నేతృత్వంలో జిల్లాలోని సేవాలాల్ సేన సభ్యులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ప్రతిజ్ఞ చేశారు.

### కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల

## డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్ !

- ఇంటి నంబర్లు, హద్దులపై స్పష్టత ఇవ్వాలి...
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు.

**కరీంనగర్ వెలుతురు జూన్ 04:**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్యల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దాం..

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**

ఈ నెల 6వ తేదీ నుండి తలపెట్టిన ప్రొ? జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎ.టి.డి.ఓ. పురుషోత్తంతో కలిసి వసతిగృహాల సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ నెల 6వ తేదీన అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, స్వయం సహాయక సంఘాలు, ఎ.ఎ.పి.సి. సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, పాత విద్యార్థుల భాగస్వామ్యంతో మారుమూల ప్రాంతాలలో అవగాహన కల్పించాలని, ప్రతిజ్ఞ, బడిబాట ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ఇంటింటిని సందర్శించి బడి వయస్సు పిల్లలను నమోదు చేయాలని, జాబితా తయారు చేయాలని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించాలని, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించాలని, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్లోని కొమురంభీం కాంప్లక్స్లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయాలని, తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అభివృద్ధి పనులను

## వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 04**

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీరాజ్, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, జిల్లా పరిషత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరై కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని స్వంత భవనాలు లేని గ్రామపంచాయతీ కార్యాలయాలు, పురోగతిలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపుల వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలు పూర్తి అయిన మేరకు బిల్లులు సమర్పించాలని తెలిపారు. భవన నిర్మాణానికి భూమి గుర్తించని ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ తెగల జనాభా అధికంగా ఉన్న అటవీ ప్రాంతాలో భూమి అందుబాటులో లేనట్లయితే అటవీ భూమి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్దం చేసి సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీల వారిగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎ.ఈ. ఈ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## కరీంనగర్ లోని బస్టాండ్ సమీపంలోని ప్రముఖ హోటల్ మయురా ఆహారంలో ఈగలు









ఉదయం టిఫిన్ చేసేందుకు ఏసీ సెక్షన్ లో కి వెళ్లిన భగత్ నగర్ కి చెందిన భాస్కర్ శ్రీను అనే వ్యక్తులు పూరీ ఆర్డర్ ఇవ్వగా పూరి కర్రిలో చనిపోయిన ఈగలు దర్శనం ఇవ్వడంతో కంగుతిన్న కస్టమర్లు...
ఇదేంటని సిబ్బందిని అడిగితే ఈగ కదా అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన హోటల్ సిబ్బంది...
కూరలో ఈగ వచ్చిన విషయాన్ని మున్సిపల్ అధికారి జక్కుల సువార్త దృష్టికి కస్టమర్లు...
ఒక పని చేయండి... ఈగ వచ్చిన అంశం పేపర్లో వేయించండి... అని సలహా ఇచ్చిన కరీంనగర్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సువార్త..
ఇదే అంశంపై మున్సిపాలిటీ కార్యాలయంలో పిర్యాదు చేసేందుకు వెళ్లిన యువకులు...
ఉదయం 11.30 గంటలు అయినా పత్తలేని బల్దియా సిబ్బంది...
ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న హోటల్స్ పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన కస్టమర్లు...

**కరీంనగర్ వెలుతురు జూన్ 04:**

## బీసీల సమస్యలు రిజర్వేషన్లపై మంత్రి మండలి లో చర్చించి ప్రకటించాలి.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 04:** ఈరోజు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం సచివాలయంలో జరుగుతున్నందున దానిలో బీసీల సమస్యలు,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై చర్చించి ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదహారు నెలలు గడుస్తున్న బీసీలకు ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేరలేదని బీసీలకు ప్రతి సంవత్సరం సబ్ ప్లాన్ ఇస్తామని ప్రకటించారని ప్రస్తుతం దాని ఊసే లేదని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలన్నిటిని విడుదల చేయాలని ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులందరికీ ర్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని లింగంగౌడ్ కోరారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ :**
అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామం రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని అమ్రాబాద్ మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి ఏ సి మెంబర్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల యొక్క భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించు కోవాలని ఆయన సూచించారు రైతులు భూసమస్యలు పరిష్కరించుకోవడానికి రెవెన్యూశాఖ అధికారులను కలిసి భూబాధితులు ఫిర్యాదు చేసుకోవచ్చని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు వ్యవసాయ అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాలకంటి బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నాయకులు

**మనోహరాబాద్ వెలుతురు జూన్ 04:**
మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లకల్ గ్రామంలో గల శ్రీ వనదుర్గ కాలకంటి బంగారమ్మ ఆలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా రఘునందన్ రావు ను గెలిపించిన మెదక్ లోక్సభ నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారి సూచనలతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న రఘునందన్ రావుకు జాతీయ అధ్యక్షులు నడ్డా,





హోం శాఖ మంత్రి అమిత్ షా ల ఆదేశాలు సూచనలతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతిరోజు ప్రతిక్షణం నిరంతనంగా ప్రజల్లోనే ఉంటూ ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మండనలు పొందుతున్న రఘునందన్ రావు గారికి నిండు నూరేళ్లు భగవంతుడు ఆశీస్సులు ఉండాలని మరిన్ని అత్యున్నత స్థాయి పదవులు కల్పించాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, మండల నాయకులు ఎర్రోళ్ల కృష్ణ ఎల్ ప్రభాకర్ గౌడ్, సదాశివులు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి టౌన్ నూతన సి ఐ రమేష్ ని సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**రమణ పేట వెలుతురు న్యూస్ జూన్ 04**
భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్ ని ఆఫీసులో, మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్ లో పోలీస్ పీకేట్లు ఏర్పాటు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీరామ్ శరత్, కంఠం కిషోర్ పటేల్, నర్సింగ్ రావు విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల గ్రామాభివృద్ధిలో కామ్రేడ్ యాదమ్మ పాత్ర మరువలేనిది.

- సిపిఎం మండల కార్యదర్శి బోడుపల్లి వెంకటేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 04**
మునిపంపుల గ్రామ అభివృద్ధిలో మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ కృషి మరువరానిదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గ్రామ సిపిఎం నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ 9వ వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపం వద్ద పార్టీ గ్రామనాయకులతో కలసి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో చురుకుగా పాల్గొని మహిళలను చైతన్యం చేయడంలో యాదమ్మ పాత్ర కీలకం, లక్ష్మాపురం నుండి మునిపంపులకు ఏటీ కాల్వ కోసం పోరాడి ఫలితం సాధించడం జరిగిందన్నారు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని యాదమ్మ మరణం సిపిఎం ప్రజా పోరాటలకు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలోకుమారులు గోకారం రవి,ప్రభాకర్,సిపిఎం గ్రామ శాఖ నాయకులు తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్రశేఖర్, గునుగుంట్ల సత్తయ్య, ఎండీ మైనొద్దీన్, భూడిద బిక్షం, జంపాల ఉమాపతి, గంటెపాక శివ కుమార్, బత్తిని సందీప్,కునూరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామయ్య గారిని పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు జూన్ 04:**
పటాన్‌చెరు టౌన్ అంబేద్కర్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామయ్య గారు ఇటీవల కడుపు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామయ్య త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని, మేమంతా మీకు అండగా ఉన్నాం, ధైర్యంగా ఉండండి అని అన్నారు.

## గ్రామాలలోని సమస్యలు తెలుసుకుంటూ మార్నింగ్ వాక్



**మునుగోడు వెలుతురు జూన్ 04:**
మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో మార్నింగ్ వాక్ చేసుకుంటూ పారిశుద్ధ పనులను అభివృద్ధి పనులను పరిశీలించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఉదయం 6 గంటలకు మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామం చేరుకుని వీధులన్ని కలియ తిరుగుతూ పారిశుద్ధ పనులను పరిశీలించారు...



అందించడానికి తన సొంత ఖర్చులతో కాలువ తవ్వించి నీటిని తరలించిన నేపథ్యంలో పులిపలుపుల పెద్ద చెరువులో ఎంత మేరకు నీరు చేరుకుంది చెరువు కట్ట పటిష్టంగా ఉందా లేదా



అనంతరం ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు నుండి పులిపలుపుల చెరువుకు నీరు



అనే విషయాలతో పాటు చెరువు అలుగును గ్రామస్థులతో కలిసి పరిశీలన చేశారు...
పులిపలుపుల నుండి బీరెల్లిగూడం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి,, రోడ్డుకు చుట్టు పక్కల ఉన్న రైతులతో మాట్లాడారు... రోడ్డు ను ప్రమాదకర మూల మలుపులు లేకుండా స్ట్రైట్ గా ఉండేలా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఆదేశించారు.
ఉకోండి గ్రామానికి చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ మురళి, మర్రి మత్స్యగిరి యువకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు....

## విద్యుత్ఘాతం తో పాడిగేదే మృతి



**సూర్యాపేట రూరల్ వెలుతురు జూన్ 04:**
విద్యుత్ఘాతంతో పాడిగేదే మృతి చెందిన ఘటన మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో బుధవారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొండ పిచ్చయ్య పాడిగేదే దాసరి జోగయ్య వ్యవసాయ క్షేత్రంలో మేతకోసం వెళ్లి స్టార్టర్ వైర్ తగిలి మృతి చెందినట్లు చెప్పారు. రూ. 80 వేల వ్యయం కలిగిన పాడిగేదే మృతి చెందటంతో రైతు కుటుంబం బోరున విలపించింది. రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



*బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని విటల్వాడీలో ఉన్న మల్కోటే పార్క్ లో యోగా డే ప్రిపరేషన్ లో భాగంగా యోగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విచ్చేశారు.*

హైదరాబాద్ వెలుతురు జూన్ 04:

## రైతులు పండించే వరి,పత్తి మరియు చిరుధాన్యాలకు మద్దతు ఇవ్వాలి

- నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 04**
పట్టణ కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పండించే వరి పత్తి మరియు చిరుధాన్యాలకు గాను మద్దతు ధర అలాగే రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పేద ప్రజలకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియలు ప్రారంభించిన టువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నరేంద్ర మోడీ కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అలాగే రైతులకు భరోసాలిస్తూ వారికి మద్దతు ధర ప్రకటించడం అనేది హర్షనీయం. మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతులకు చాలా మేలు చేకూరుతుంది నష్టాల్లో ఉన్న రైతులని ఆదుకోవడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టే రమేష్, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, బిజెపి సీనియర్ నాయకులు మద్దెలపూరి ఐలయ్య, గోపగోని అశోక్, మండల కార్యదర్శి బతక్క నరేష్, ఐలాపురం అశోక్, బొడ్డుపల్లి సైదులు, బద్దుల మల్లేష్, మేడి పురుషోత్తం, ఏనుతుల సురేష్, సంగిశెట్టి వెంకటేష్, బెజ్జంకి ఆంజనేయలు, మచ్చ మహేష్, నల్లబోతు మధు తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

# ప్రభుత్వం జారీ చేసిన మూడు నెలల రేషన్ బియ్యం జారీ ప్రక్రియలో.... అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లు !!?

- ఆన్లైన్ వేలిముద్ర ఒక దగ్గర బియ్యం ఒక దగ్గర ఇది ఎక్కడి విచిత్రం.
- నష్టపోతున్న లబ్ధీదారులు !
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**మెదక్ వెలుతురు జూన్ 04 :**
కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోయే వర్షాకాలంలో రేషన్ లబ్ధీదాలకు ఇబ్బందులు కలగకుండా ఉండడానికి మూడు నెలల రేషన్ బియ్యం ఇప్పటికే డీలర్లకు పంపిణీ చేసింది. నిన్నటి నుండి ఈ రేషన్ బియ్యం లబ్ధీదారులకు మెదక్ జిల్లా వ్యాప్తంగా అందజేస్తున్నారు. ఐతే ఇదే అదనుగా జిల్లా వ్యాప్తంగా డీలర్లు చేతివాటం చూపుతున్నారు. ఆన్లైన్ లో ముఖగుర్తింపు లేదా వేలిముద్రలు లేదా మొబైల్ కు వచ్చే ఓటీపీ ద్వారా నిర్ధారణ చేసుకుని లబ్దిదారులకు ఇవ్వాల్సి ఉంది. ఐతే దీనికి విరుద్ధంగా తూప్రాన్ మున్సిపల్



పరిధిలోని ఓ రేషన్ డీలర్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి లబ్దిదారుల వేలిముద్రలు ఒకచోట తీసుకుని రెండు మూడు కిలోమీటర్ల దూర ప్రాంతంలో బియ్యం మరో చోట ఇస్తామని చెప్తూ పాత విధానం ప్రకారం బియ్యం ప్లేసులో తక్కెడ బాట్లు ఉపయోగించి వేలిముద్ర తీసుకోవడం విచిత్రమైన సంఘటన తూప్రాన్ మున్సిపాలిలో జరుగుతున్నది. అందినకాడికి దండుకుంటున్నట్లు లబ్దిదారులు వాపోతున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులు జిల్లాలోని రేషన్ డీలర్ షాపులను తనిఖీ చేసి అర్హులైన లబ్ధీదారులకు సకాలంలో బియ్యం అందేలా చూడాలని రేషన్ లబ్ధీదారులు మీడియా ద్వారా తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన దాతలు..



**వెలుతురు, చారకొండ 04జూన్ :**
చారకొండ మండలం లోని జెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నేమలి గుట్టతండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. జేపల్లి ఉపాధ్యాయుడు మహేష్ రూ. 10 వేలు, జేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సిరాజ్ రూ. 10వేలు నిర్వాహకులకు అందజేశారు. ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి మరి యు అభివృద్ధికి సహకరిస్తున్న దాతల కుటుంబాలకు, గ్రామస్తులకు, భక్తుల కు...ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## కవిత బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ముందు ధర్నా చేయాలి

- తండ్రి ఏర్పాటు చేసిన పార్టీలో కూతురికి ప్రాధాన్యత లేదు
- కేసీఆర్ తప్పు చేశాడు కాబట్టే విచారణకు హాజరు కావడం లేదు
- ఆరోపించిన టిపీసీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రసాద్ సగరపు

**హైదరాబాద్, వెలుతురు జూన్ 04 :**



ఎమ్మెల్సీ కవిత ధర్నా చేయవల్సింది ఇందిరాపార్క్ దగ్గర కాదు భారత రాష్ట్ర సమితి కార్యాలయం ముందు అని టిపీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రసాద్ సగరపు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తండ్రి పెట్టిన పార్టీలోనే కూతురికి ప్రాధాన్యత లేదని ఆరోపించారు. కవితకు దమ్ముంటే ధర్నా చౌక్ లో కాదు పార్టీ ఆఫీస్ ముందు ధర్నా చెయాలని సవాల్ విసిరారు. కెసిఆర్ కు నోటీసులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. తప్పు చేయకుంటే భయం ఎందుకు విచారణకి హాజరు కావాలన్నారు. తప్పు చేసి ఎన్ని రోజులు హాజరు కాకుండా తప్పించుకోవడం మంచి పద్ధతి కాదని అన్నారు. నూటికి 200 శాతం కేసీఆర్ తప్పు చేశాడు కాబట్టే కాళేశ్వరం మీద వేసిన జ్యూడిషల్ కమిషన్ కు హాజరు కవడం లేదని విమర్శించారు.

## తొక్కిసలాట దురదృష్టకర ఘటన

- కాంగ్రెస్ చేతకానితనమే కారణం: కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూన్4( వెలుతురు):**



బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు- చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ- సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటు-న్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

# 18 నెలల ప్రజా పాలనలో బాగంగా నియోజవర్గంలో ఇంత మంది పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం.



**చౌటుప్పల్ వెలుతురు జూన్ 04:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని దామెర గ్రామంలో సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి కామెంట్స్:
18 నెలల ప్రజా పాలనలో బాగంగా నియోజవర్గంలో ఇంత మంది పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం.
గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే వెళ్లే తప్ప పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ లో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు.
నియోజక వర్గానికి 10 వేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.
ఇంకా ఎంతో మంది పేదలు ఇండ్లు లేక బాధపడుతున్నారు.
ఎవరు అధైర్యపడొద్దు ప్రతి పేదవారికి ఇల్లు ఇప్పించే బాధ్యత నాది.
గత ప్రభుత్వం లో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వారి పార్టీ వాళ్ళకే ఇచ్చింది, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీలకతీకంగా పథకాలు అమలు చేస్తున్నాం.



పైరవి కారులకు, అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందినట్లయితే క్యాన్సిల్ చేసి మరి పేదవాళ్లకు అందేలా చేస్తా.
ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల కు సరిపోవు. ప్రభుత్వం దృష్టికి జిల్లా కలెక్టర్లు తీసుకు పోవాలి.
సిమెంట్, ఐరన్ ధరలను అధికంగా దళారులు పెంచారు.
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్లకు ఇప్పిస్తా.
మునుగోడు నుండి అధిక మెజార్టీతో గెలిపించిన మీ అందరికీ ఇల్లు కట్టించి మీ ఋణం తీర్చుకుంటా.
దేశంలో ఇంతమంది కి ఇండ్లు ఇచ్చే పథకం ఏ ప్రభుత్వం తేలేదు....

## అత్తాపూర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభం

- ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్





**హైదరాబాద్, వెలుతురు జూన్ 4, 2025:**
అత్తాపూర్ లోని నలందా నగర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాన్య శ్రీ ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యత గల ప్రాథమిక విద్యను అందించడానికి ఈ తరహా విద్యాసంస్థలు అవసరమని అన్నారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీమతి శ్వేతా మరియు రవి గారిని అభినందించిన ఆయన, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తాను అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్‌గా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి. మల్లేష్ ముదిరాజ్ హాజరై స్కూల్ నిర్వహణను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీపీసీసీ కి చెందిన ఎం. భాస్కర్ గౌడ్, ఎం. రవీందర్ గౌడ్, నలందా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ గోపాల్ మరియు కమిటీ మెంబర్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని, స్కూల్ విజన్ మరియు మిషన్‌ను మెచ్చుకుని తమ మద్దతును ప్రకటించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భముగా , స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదుల్ని వేస్తుందన్న నమ్మకాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో స్మార్ట్ అండ్ సేఫ్ కాలనీగా గోదావరి హెూమ్స్ తీర్చిదిద్దాం



- సీసీ కెమెరాల ఏర్పాటుతో స్మార్ట్ అండ్ సేఫ్ కాలనీగా గోదావరి హెూమ్స్ తీర్చిదిద్దాం
- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**జీడిమెట్ల వెలుతురు జూన్ 04:**
బుధవారం రోజున 132 – జీడిమెట్ల డివిజన్ గోదావరి హెూమ్స్ కాలనీలో సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత పటిష్టమవుతుందన్నారు. గతంలో ఎస్. ఎన్.డి.పి నిధుల ద్వారా గోదావరి హెూమ్స్ నందు మురుగు నీరు ప్రవాహ సమస్యను పరిష్కరించగలిగామని, రానున్న రోజుల్లో గోదావరి హెూమ్స్ కాలనీలోని పార్కుతో పాటు సీసీ రోడ్డు పనులను చేపట్టి కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి కె.రామాచారి, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శేఖర్, ఎల్లా గౌడ్, రాముడు యాదవ్, శ్రీకాంత్, కుంట వేణు, చక్రవర్తి, శంకర్, విజయ్ హరీష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుమార్, ఆటో బలరాం, మహిళా నాయకురాలు పద్మా, అరుణా రెడ్డి, కృష్ణవేణి, పద్మా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



### కలిసి మెలిసి పార్టీలకతీతంగా

## బిసి అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం ఉన్నది

- బడుగు బలహీన వర్గాలు బయటపడాలంటే చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం పెరగాలి
- వడ్డగోని అంజయ్య గౌడ్



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 04:**
బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వడ్డగోని అంజయ్య గౌడ్ గారి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ సందగండ్ల మధు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గూడ శ్రీదేవి పాల్గొని త్వరలో జరగబోయే బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఎన్నికలు వచ్చినప్పుడే బడుగు బలహీన వర్గాలు గుర్తుకు వస్తాయని లేనిపోని హామీలతో ఓట్లు దండుకొని ఆయా వర్గాల హామీలను తుంగలో తొక్కడం మనం చూస్తున్నామని ఈ పరిస్థితి నుండి బడుగు బలహీన వర్గాలు బయటపడాలంటే చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం పెరగాలని ఆ దిశగా మనమందరం కలిసి మెలిసి పార్టీలకతీతంగా అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం ఉన్నదని దానికోసం బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాజీలేని పోరాటం చేస్తుందని వారు తెలియజేశారు. అందులో భాగంగానే జరగబోయే బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు విషయాలను చర్చించుటకు ప్రతి కుల సంఘం నుండి పెద్దలు హాజరై భవిష్యత్ కార్యక్రమాల గురించి తమ యొక్క సలహాలు ఇచ్చి చర్చలో భాగస్వాములు కావాలని వారు తెలియజేశారు. ఇట్టి సమావేశంలో రంగారెడ్డి జిల్లా నాయకులు వైస్ ప్రెసిడెంట్ పున్న శ్రీనివాస్ నేత,జనరల్ సెక్రెటరీ ఎన్ పెద్దయ్య యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షులు మునగపాటి పరమేశ్ నేత,డి శ్రీనివాస్ చారి, బ్రహ్మ ప్రసాద్, మేకల పాండు ముదిరాజ్, పర్వతాలునేత, కర్నాటి అశోక్ నేత,గోపు పర్వతాలు, మునగపాటి సాంబశివ, వెంకటేశ్వర్ల రాజు తదితరులు పాల్గొన్నారు

## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

- 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్




**హైదరాబాద్,జూన్4( వెలుతురు):**
ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నాం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి –టె–ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# భారత దేశ అమృత తరానికి సాధికారత

హైదరాబాద్ వెలుతురు జూన్ 04:

*"అమృత తరం ఆకాంక్షలను నెరవేర్చి, అనంతమైన అవకాశాలను కల్పించి, వారి మార్గంలో అవరోధాలను తొలగించడమే మా ప్రభుత్వ సంకల్పం"*

**- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ**

### పరిచయం

యువతరానికి సాధికారత కల్పించడానికి గత పదకొండేళ్లుగా భారత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా మనదేశంలోనే ఉంది. అందులోనూ 65 శాతం మంది 35 ఏళ్ల లోపు వారే ఉన్నారు. దేశాభివృద్ధిని వేగవంతం చేయడానికి, దీర్ఘకాలిక వ్యూహాత్మక అభివృద్ధికి ఈ అంశాన్ని కీలకమైన అవకాశంగా ప్రభుత్వం భావిస్తోంది. యువత ఎదగడానికి, వారి ఆశయాలను సాధించడానికి, భవిష్యత్తులో దేశానికి నాయకత్వం వహించేలా చేయడానికి దోహదపడటమే దీని ధ్యేయం. దేశ యువతకు నాణ్యమైన విద్య, ఆధునిక నైపుణ్యాలు, మంచి ఉద్యోగాలు, అవసరమైన తోడ్పాటు అందించి వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతోంది.

### విద్య:

### జ్ఞానశక్తిని పెంచడం

గడచిన దశాబ్దంలో పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో వేగవంతమైన పురోగతిని దేశం సాధించింది. ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ లాంటి విద్యాసంస్థల్లో చేపట్టిన ప్రధాన సంస్కరణలు, విస్తరణ కార్యక్రమాలు.. నాణ్యమైన, భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా అందరికీ విద్యను అందించడంలో ప్రభుత్వ ధృడమైన సంకల్పాన్ని తెలియజేస్తున్నాయి.

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020:
పాఠశాల విద్య, సాంకేతిక విద్యతో సహా ఉన్నత విద్యలో వివిధ సంస్కరణలను 29.07.2020న ప్రకటించిన జాతీయ విద్యా విధానం 2020 ప్రతిపాదిస్తుంది. 2030 నాటికి పూర్వ ప్రాథమిక పాఠశాల నుంచి మాధ్యమిక స్థాయి వరకు జీఈఆర్ (స్థూల నమోదు నిష్పత్తి) 100 శాతానికి, వృత్తి విద్యతో సహా ఉన్నత విద్యలో జీఈఆర్‌ను 26.3 శాతం (2018) నుంచి 2035 నాటికి 50 శాతానికి పెంచడమే దీని లక్ష్యం.

### ఉన్నత విద్యా సంస్థలు:

ఏఐఎస్‌హెచ్ఈ పోర్టల్ ప్రకారం ఉన్నత విద్యా సంస్థ (హెచ్ఈఐ)ల సంఖ్యలో 13.8 శాతం పెరుగుదల నమోదైంది. ఈ సంఖ్య 2014-15లో 51,534 నుంచి 2025, మే నాటికి 70,683కి పెరిగింది. ఇందులో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, స్వయం ప్రతిపత్తి కలిగిన విశ్వవిద్యాలయాలు/కళాశాలలు, పీఎం విద్యాలక్ష్మి, పరిశోధనాభివృద్ధి సంస్థలు ఉన్నాయి.

### విశ్వ విద్యాలయాల వృద్ధి:

2014-15లో 760గా ఉన్న విశ్వవిద్యాలయాల సంఖ్య 2025, మే నాటికి 1,334కి పెరిగింది. ఇది అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థల పట్ల భారత్ నిబద్ధతను తెలియజేస్తుంది.

### కళాశాలల వృద్ధి:

2014-15లో 38,498గా ఉన్న కళాశాలల సంఖ్య నుంచి 2025, మే నాటికి 51,959కి పెరిగింది. ఉన్నత విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను ఇవి నెరవేరుస్తాయి.

### ఐఐటీల పెరుగుదల:

2014లో 16 మాత్రమే ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లు ఉండేవి. తర్వాతి సంవత్సరాల్లో 7 కొత్త ఐఐటీల ప్రారంభంతో మే 2025 నాటికి వాటి సంఖ్య 23కి పెరిగింది.

### ఐఐటీల మౌలిక వసతుల పెంపు:

5 ఐఐటీల (తిరుపతి, పాలక్కడ్, భిలాయ్, జమ్ము, ధార్వాడ్) ఫేజ్-బి విస్తరణకు 2025, మే 7న మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే 2025-2029 కాలానికి మౌలిక వసతుల నిమిత్తం రూ.11,828.79 కోట్లు మంజూరయ్యాయి. ఈ అయిదు ఐఐటీల నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థుల సంఖ్య ప్రస్తుతమున్న 7,111 నుంచి 13,687కు పెరగనుంది. అంటే 6,576 మంది విద్యార్థులు పెరగనున్నారు.

### ఐఐఎం:

2014లో 13 ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం)లు ఉండేవి. 2025 నాటికి ఈ సంఖ్య 21కి పెరిగింది.

### వైద్య విద్యకు ప్రోత్సాహం:

2014 నుంచి ఎయిమ్స్ సంస్థల సంఖ్య 7 నుంచి 23కు అంటే మూడు రెట్లు పెరిగింది. దీనికి అదనంగా వైద్య కళాశాలలు 387 నుంచి 2,045కు పెరిగాయి. ఇవి 2024 నాటికి 1.9 లక్షల వైద్య విద్య సీట్లను అందిస్తున్నాయి.

### పాఠశాలల అభివృద్ధి:

### పీఎం శ్రీ (పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) యోజన ద్వారా 14,500 పాఠశాలలను ఆధునికీకరించున్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన పీఎం శ్రీ (పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం 2022 సెప్టెంబర్లో ప్రారంభమైంది. అయిదేళ్ల కాల వ్యవధికి (2022-23 నుంచి 2026-27 వరకు) రూ.27,360 కోట్ల (కేంద్రం వాటా రూ. 18,128 కోట్లు)ను ఖర్చు చేస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలలను జాతీయ విద్యా విధానం 2020లోని అన్ని అంశాలను ప్రదర్శించే ఆదర్శ విద్యాలయాలుగా మార్చడమే ఈ పథకం లక్ష్యం. ఈ పాఠశాలలు నాణ్యమైన విద్య, సంపూర్ణాభివృద్ధి, 21వ శతాబ్దపు నైపుణ్యాలపై దృష్టి సారిస్తాయి. అదే సమయంలో పొరుగు పాఠశాలలకు మార్గదర్శక విద్యాలయాలుగా వ్యవహరిస్తాయి.

### నైపుణ్యాలు:

### భవిష్యత్తు ఉద్యోగాల కోసం సన్నద్ధమవడం

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా భారత్‌లో ఉంది. దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే.. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించడం ముఖ్యం. ఈ విషయంలో గడచిన కొన్నేళ్లుగా గణనీయమైన అభివృద్ధి జరిగింది. ఫైనల్, ప్రీఫైనల్ సంవత్సరాల్లో ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న విద్యార్థుల సంఖ్య 2014లో 33.9% నుంచి 2024లో 51.3%కి పెరిగింది.

### పీఎం కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై):

### 2015 నుంచి 1.63 కోట్ల మందికి పైగా యువత వివిధ నైపుణ్య రంగాల్లో శిక్షణ పొందారు.

దేశంలోని యువతకు షార్ట్ టర్మ్ ట్రైనింగ్ (ఎస్‌టీటీ), రికగ్నిషన్ ఆఫ్ ప్రయర్ లెర్నింగ్ (ఆర్‌పీఎల్) ద్వారా నైపుణ్యాలు అందించే లక్ష్యంతో 2015లో ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన (పీఎంకేవీవై) ప్రారంభమైంది.

పీఎంకేవీవై 1.0 (2015-16)లో 19 లక్షలకు పైగా అభ్యర్థులు శిక్షణ పొందారు.


పీఎంకేవీవై2.0 (2016-20)లో 1.10 కోట్ల మంది అభ్యర్థులు శిక్షణ పొందారు.

పీఎంకేవీవై 3.0 (2020-21)లో 7.37 లక్షల మంది అభ్యర్థులు శిక్షణ పొందారు.

పీఎంకేవీవై 4.0, ప్రస్తుత పథకం 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లో ఉంది.

### సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు:

శిక్షణ ద్వారా కార్మికుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, పున:శిక్షణ ద్వారా వారి సామర్థ్యాలను మెరుగుపరచడంపై ముడి సరకుల రంగం దృష్టి సారించింది. దీనికి మద్దతుగా, ఉన్నత




ఉద్యోగాల కోసం 40 క్వాలిఫికేషన్ ప్యాక్ (క్యూపీ)లను సెక్టార్ స్కిల్ కౌన్సిల్ అభివృద్ధి చేసింది. అధునాతనమైన ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాల గురించి చెప్పే స్పష్టమైన మార్గదర్శకాలే ఈ క్యూపీలు. పారిశ్రామిక ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన ఉద్యోగాలు సాధించేందుకు సరైన శిక్షణ పొందడంలో కార్మికులకు ఇవి సహకరిస్తాయి.

స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక రంగంపై జాతీయ విధానం 2015లో ప్రారంభించింది. అలాగే నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) ద్వారా సెక్టర్ స్కిల్ కౌన్సిల్ (ఎస్ఎస్‌సీ)లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. నైపుణ్యాల మధ్య అంతరాన్ని విశ్లేషించడం ద్వారా గుర్తించిన కీలక రంగాలపై ఈ మండళ్లు దృష్టి సారిస్తాయి. ఇప్పటి వరకు ఎన్ఎస్‌డీసీ బోర్డు 36 ఎస్ఎస్‌సీలను ఆమోదించింది. వాటి పాలక మండళ్లలో పాల్గొంటున్న 600 మందికి పైగా కార్పొరేట్ ప్రతినిధులు పరిశ్రమకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందేలా చూస్తున్నారు.

### అధునాతన శిక్షణ:

బీహెచ్ఈఎల్, తిరుచ్చి వద్ద వెల్డింగ్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కామన్ ఇంజినీరింగ్ ఫెసిలిటీ సెంటర్ (సీఈఎఫ్‌సీ)లో 8,143 మంది వెల్డింగ్ టెక్నాలజీల్లో శిక్షణ పొందారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 87.06 కోట్లు. దీనిలో రూ. 69.648 కోట్లను భారీ పరిశ్రమల శాఖ మంజూరు చేసింది.

చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎస్ఎంఈ)లకు, అంకురసంస్థలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అధునాతన ఇంజినీరింగ్ పరికరాలు, యంత్రాలు, సాంకేతికతలను అందుబాటులో ఉంచే భాగస్వామ్య పని ప్రదేశం లేదా కేంద్రంగా కామన్ ఇంజినీరింగ్ ఫెసిలిటీ సెంటర్ (సీఈఎఫ్‌సీ) వ్యవహరిస్తుంది.

### ఉపాధి:

### కెరీర్ నిర్మాణం

ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాల విస్తరణ ప్రభుత్వానికి అత్యంత ప్రధానమైన అంశాలు. నియామకాలు, పారిశ్రామికాభివృద్ధి, ఎగుమతులపై దృష్టి సారించి చేపట్టిన ప్రయత్నాలు అన్ని రంగాల్లో ఉద్యోగాలను సృష్టించడంలో తోడ్పడ్డాయి.

### రోజ్‌గార్ మేళా:

దేశవ్యాప్తంగా ఉద్యోగావకాశాలను పెంపొందించే కీలకమైన కార్యక్రమంగా రోజ్‌గార్ మేళాను 2022 అక్టోబర్ 22న ప్రధానమంత్రి ప్రారంభించారు. అర్థవంతమైన ఉపాధి అవకాశాలు అందించడం ద్వారా యువతకు సాధికారత కల్పించి, దేశాభివృద్ధిలో వారి పాత్రను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఇప్పటి వరకు 15 జాతీయస్థాయి రోజ్ గార్ మేళాలు నిర్వహించారు. వాటి ద్వారా దాదాపు 10 లక్షల మందికి నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఇవి ప్రభుత్వ ఉద్యోగాలను అందించడంతో పాటు దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను పెంచాయి.

### ఈపీఎఫ్‌వో ఉద్యోగ వృద్ధి:

2017 నుంచి ఈపీఎఫ్‌వోలో 8.59 కోట్ల మంది కొత్త చందాదారులు చేరారు. ముఖ్యంగా 2020, ఏప్రిల్ నుంచి చేరిన వారిలో 18-28 ఏళ్ల వయసున్నవారు 3.45 కోట్ల మందికి పైగా ఉన్నారు. ఇది యువతలో ఉద్యోగాల పెరుగుదలను సూచిస్తుంది.

సంఘటిత రంగంలో కార్మికుల పదవీ విరమణ పొదుపులను నిర్వహించే ప్రభుత్వ వ్యవస్థే ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో). ఇది 1951లో ఈపీఎఫ్ ఉత్తర్వులతో ప్రారంభమైంది. ఆ తర్వాత దీని స్థానంలో1952లో ఈఫీఎఫ్ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చారు.

### ఔత్సాహిక పారిశ్రామికత:

ఉద్యోగార్థుల నుంచి ఉపాధి సృష్టికర్తల వరకు భారతీయ యువతలో వృద్ధి, స్వావలంబన సాధనకు ఔత్సాహిక పారిశ్రామికత ఇప్పుడు కీలకమైన చోదక శక్తిగా మారింది. ప్రభుత్వం అందిస్తున్న బలమైన తోడ్పాటుతో వ్యాపారాన్ని ప్రారంభించడం భారతీయ యువతకు గౌరవనీయమైన, సాధించగలిగే లక్ష్యంగా మారింది.

### స్టార్టప్ ఇండియా కార్యక్రమం:

దేశంలో శక్తిమంతమైన ఔత్సాహిక పారిశ్రామిక వ్యవస్థను తయారు చేయడంలో స్టార్టప్ ఇండియా కీలకపాత్ర పోషించింది. 2016లో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 1.6 లక్షల గుర్తింపు పొందిన అంకుర సంస్థలకు మద్దతు అందించి, 17.6 లక్షల ఉద్యోగాలను కల్పించింది.



### డీపీఐఐటీ గుర్తింపు పొందిన అంకుర సంస్థలు:

స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని అమలు చేసి, పర్యవేక్షించే నోడల్ ఏజెన్సీగా పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) వ్యవహరిస్తుంది. ఇది భారతీయ ఆవిష్కరణల వ్యవస్థలో రాణించేలా అంకుర సంస్థలకు అవసరమైన మద్దతు అందిస్తుంది.

ఈ తరహా కేంద్రీకరించిన మద్దతు, అనుకూలమైన వాతావరణం ఫలితంగా, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద అంకుర సంస్థల వ్యవస్థగా భారత్ అవతరించింది. డిసెంబర్ 31, 2024 నాటికి 1.57 లక్షలకు పైగా స్టార్టప్‌లను డీపీఐఐటీ గుర్తించింది. ఈ అంకుర సంస్థలు 2017-2024 మధ్య మొత్తంగా 4.8 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించాయి.

### ముద్ర యోజన:

2015, ఏప్రిల్ 8న ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) లక్షల మంది చిరు వ్యాపారులకు సులభంగా రుణాలను అందిస్తుంది. ఔత్సాహిక వ్యాపారులను మరింత ప్రోత్సహించేందుకు 2024, జులై 23న ఈ రుణ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు పెంచారు.

గత దశాబ్దంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంజూరు చేసిన రుణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2015-16లో 3.49 కోట్ల రుణాలు మంజూరైతే.. అవి 2023-24 నాటికి 6.67 కోట్లకు పెరిగాయి. 2024-25కి గాను మార్చి 21 నాటికి ఈ రుణాల తాత్కాలిక సంఖ్య 4.53 కోట్లుగా ఉంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కిచ్చిన ఈ మొత్తం రుణాలు (రూపాయల్లో చూసినపుడు) 2015-16 లో రూ.1.37 లక్షల కోట్లు ఉండగా... 2024-25 లో రూ.33.65 లక్షల కోట్లకు పెరిగాయి.

### క్రీడలు:

క్రీడా దేశంగా భారత్‌ను తయారుచేయడం దేశ వ్యాప్తంగా క్రీడలను, యువ ప్రతిభను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రధానమైన చర్యలు చేపడుతోంది. మెరుగైన శిక్షణ, సౌకర్యాలు, ఆర్థిక తోడ్పాటుతో భారత్ బలమైన క్రీడాదేశంగా మారుతోంది.

### టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్):

ఈ పథకం కింద 94 మంది ప్రధాన క్రీడాకారులు, 112 మంది భవిష్యత్ క్రీడాకారులు వారి శిక్షణ, సన్నద్ధతకు అవసరమైన పూర్తి సహాయం పొందుతున్నారు.

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రధాన కార్యక్రమమే ఈ టార్గెట్ ఒలంపిక్ పోడియం స్కీమ్ (టాప్స్). ఒలింపింక్, పారాలింపిక్ పతకాలను గెలుచుకొనేలా దేశంలోని అత్యుత్తమమైన క్రీడాకారులకు మద్దతు ఇచ్చేందుకు 2014, సెప్టెంబర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, పరికరాలు, అంతర్జాతీయ అవకాశాలు కల్పించడం, నెలవారీ స్టైపెండ్ తదితర అంశాల్లో పూర్తి మద్దతును అందిస్తుంది.

### ఖేలో ఇండియా కార్యక్రమం:

క్షేత్ర స్థాయిలో ప్రతిభను ప్రోత్సహించడానికి 1,048 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఖేలో ఇండియా ద్వారా 3,000 మంది అథ్లెట్లకు ఏడాదికి రూ. 6.28 లక్షల ఆర్థిక సాయం లభిస్తుంది. దేశంలో ఎక్కువ మంది క్రీడల్లో భాగం కావడం, ఉత్తమ క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే జంట లక్ష్యాలతో 'ఖేలో ఇండియా నేషనల్ ప్రోగ్రాం ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ స్పోర్ట్స్' 2016-17లో ప్రారంభమైంది. దీనిని రూ. 3,790 కోట్ల అంచనా వ్యయంతో 2021-22 నుంచి 2025-26 వరకు పొడిగించారు.

### జాతీయ క్రీడలు 2025:

ఉత్తరాఖండ్‌లో 2025 జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరిగిన 38వ జాతీయ క్రీడల్లో దేశం నలుమూలలకు చెందిన 10,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు 68 స్వర్ణ, 26 రజత, 27 కాంస్యాలతో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. మొదటి రన్నరప్‌గా మహారాష్ట్ర (54 స్వర్ణాలు, 71 రజతాలు, 76 కాంస్యాలు), రెండో రన్నరప్‌గా హర్యానా (48 స్వర్ణాలు, 47 రజతాలు, 58 కాంస్యాలు) నిలిచాయి. 2026లో జరిగే 39వ జాతీయ క్రీడలకు మేఘాలయ ఆతిథ్యమిస్తుంది. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యమివ్వాలని భావిస్తున్న నేపథ్యంలో భారత్ తన క్రీడా వ్యవస్థను బలోపేతం చేసుకుంటోంది.

పతకాల సాధనలో మైలురాళ్లు

### టోక్యో ఒలింపిక్స్ 2021, పారిస్ ఒలింపిక్స్ 2024:

టోక్యో ఒలింపిక్స్ 2020లో భారత్ 7 పతకాలు గెలుచుకుంది. వాటిలో 1 స్వర్ణం, 2 రజతం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. ప్యారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ 6 పతకాలు సాధించింది. వాటిలో 1 రజతం, 5 కాంస్య పతకాలున్నాయి.

### పారిస్ పారాలింపిక్స్ 2024:

పారిస్ పారాలింపిక్ క్రీడల్లో మొదటిసారిగా భారత్ తన సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రదర్శించింది. ఈ క్రీడల్లో రికార్డు స్థాయిలో 29 పతకాలు సాధించి భారత అథ్లెట్లు అసాధారణ ప్రతిభను కనబరిచారు.

### కామన్వెల్త్ క్రీడలు 2022:

బర్మింగ్‌హాంలో జరిగిన కామన్వెల్త్ క్రీడలు 2022లో వివిధ క్రీడాంశాల్లో 61 పతకాలు (22 స్వర్ణం, 16 రజతం, 23 కాంస్యం) భారత్ సాధించింది.

దేశ యువత సామర్థ్యాన్ని వ్యవస్థీకృతం చేయడం: నాయకత్వం, క్రమశిక్షణ, ఆవిష్కరణలను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా దేశ నిర్మాణంలో యువత చురుగ్గా నిమగ్నమయ్యేలా చేస్తోంది. అగ్నిపథ్, పునర్నిర్వచించిన జాతీయ యువజనోత్సవాలు లాంటి కార్యక్రమాలు సేవచేయడానికి, నాయకత్వం వహించడానికి, భవిష్యత్తును రూపొందించడానికి కొత్త అవకాశాలను భారతీయ యువతకు అందిస్తున్నాయి.

### అగ్నిపథ్ పథకం:

ఈ పథకం కింద 1.5 లక్షల మందికి పైగా అగ్నివీరులు ఫిబ్రవరి 2025 వరకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.


2022, జూన్ 15న అగ్నిపథ్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. దీని ద్వారా ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులను మూడు సర్వీసుల్లోనూ 'ఆఫీసర్ కంటే దిగువ ర్యాంక్' కేడర్లో నాలుగేళ్ల కాల వ్యవధికి నియమించవచ్చు. 17.5 నుంచి 21 ఏళ్ల వయసు కలిగిన అభ్యర్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.


### జాతీయ యువజనోత్సవం 2025:

స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జనవరి 11 నుంచి 12 మధ్య నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 3,000 మంది ప్రతిభావంతులైన యువ నాయకులు హాజరయ్యారు. వీరిని కఠినమైన, ప్రతిభ ఆధారిత ప్రక్రియ ద్వారా 30 లక్షలకు పైగా దరఖాస్తుల నుంచి ఎంపిక చేశారు. జనవరి 12న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో జరిగిన ప్రత్యేక చర్చా కార్యక్రమం జరిగింది. 25 ఏళ్ల నాటి జాతీయ యువజనోత్సవాల పాత విధానం నుంచి బయటపడి అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడానికి అవసరమైన వినూత్నమైన ఆలోచనలు, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలను అందించే అవకాశాన్ని యువతకు ఈ వేదిక కల్పించింది.

### ముగింపు:

గడచిన 11 ఏళ్లుగా యువతకు సాధికారత కల్పించడంపై భారత్ దృష్టి సారించింది. మెరుగైన విద్య, నైపుణ్యాల నుంచి ఉద్యోగాలు, వ్యాపార మద్దతు వరకు వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. మరిన్ని కళాశాలలను నిర్మించింది. నైపుణ్య పథకాల ద్వారా కోట్లమందికి శిక్షణ అందించింది. అంకుర సంస్థలు అభివృద్ధి చెందేలా తోడ్పాటు ఇచ్చింది. రోజ్‌గార్ మేళా, ఖేలో ఇండియా, అగ్నిపథ్ లాంటి పథకాలు యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ ప్రయత్నాల ద్వారా భారత్ తన యువ జనాభాను బలమైన, అభివృద్ధి చెందిన దేశాన్ని సాధించే శక్తిగా మారుస్తోంది. అమృత తరానికి సాధికారత కల్పించడమంటే.. ఈ అమృత కాలంలో ప్రపంచానికి నాయకత్వం వహించేలా భారత్‌కు మార్గం ఏర్పాటు చేయడం.



## చంద్ర్రగిరి కోట ప్రాంగణంలో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం నిర్వహణ...

- యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్
- యోగాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే పులివర్తి నాని
- యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...
- తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి, జూన్4, ( వెలుతురు)**

యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ పులివర్తి నాని, తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా చరిత్ర కలిగిన చంద్రగిరి కోట నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగాంధ్ర- 2025 శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ఇతర నాయకులు అధికారులు పాల్గొని యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. మ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని తెలిపారు అలాగే ప్రతి ఒక్కరు ఇంకో నలుగురికి యోగ చేయడం వల్ల ప్రయోజనాలను వివరించి వారి చేత కూడా యోగాను చేయించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతి మనిషి ఉద్యోగరీత్యా వ్యాపార రీత్యా అధిక ఒత్తిడికి గురవుతున్నారని ఒత్తిడి వలన అనేక వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగ చక్కని మార్గమనితెలియజేసారు. యోగాని ప్రతి మనిషి జీవితంలో భాగం చేసుకోవాలని ప్రతిరోజు 30 నిమిషాల పాటు యోగా చేయడం వలన అనేక జబ్బులకు దూరంగా ఉండవచ్చునని తెలియజేశారు. సర్వరోగ నివారిణిగా యోగ పనిచేస్తుందని సైంటిఫిక్ గా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో డివిజన్ల నోటిఫికేషన్




**కరీంనగర్, జూన్4, ( వెలుతురు)**

మున్సిపల్ ఎన్నికలకు త్వరలోనే నగరా మోగనున్న నేపథ్యంలో పట్టణాలు, నగరాల్లో విలీన గ్రామాలకు సంబంధించి డివిజన్లు, వార్డుల పునర్విభజనకు రాష్ట్ర సర్కారు సోమవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ మేరకు ఈ నెల 3న డివిజన్ల విభజనకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి ఉంటుంది 5 నుంచి 11 వరకు అభ్యంతరాలు, నివేదికలు స్వీకరించాలి. 12 నుంచి 16 వరకు అభ్యంతరాలను పరిశీలించాల్సి ఉంటుంది. 17, 18 తేదీల్లో డివిజన్ల విభజన పత్రాలకు కలెక్టర్ అనుమతి తీసుకోవాలి. 19న ముసాయిదా జాబితాను సీడీఎంఎకు పంపించాలి. 20న సీడీఎంఏ నుంచి ప్రభుత్వానికి నివేదికను పంపించి, 21న ఫైనల్ డివిజన్ల జాబితాను విడుదల చేస్తారు. కరీం'నగరం' సమీపంలో కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మల్కాపూర్, చింతకుంట, గోపాల్‌పూర్, దుర్శేడ్, బొమ్మకల్ గ్రామాలను కలుపుతూ ప్రస్తుతం ఉన్న 60 డివిజన్లను 66కు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు నగరపాలక అధికారులు 66 డివిజన్లకు సంబంధించి గతంలోని ఓటరు జాబితాను అనుసరించి డివిజన్ల విభజనను పూర్తి చేసి సీడీఎంఏకు పంపినట్లు సమాచారం. అందుకు సంబంధించిన ఒక జాబితా కూడా గతంలోనే సోషల్ మీడియాల్లో చక్కర్లు కొట్టింది. అప్పటి నుంచే కార్పొరేషన్‌లోని వివిధ పార్టీల నాయకుల్లో డివిజన్ల విభజనపై ప్రత్యేక ఆసక్తి నెలకొన్నది. ఎవరికివారే తమ డివిజన్ల విభజన ఎలా జరిగింది? ఏయే కాలనీల ఓట్లు ఏయే ప్రాంతాల్లో కలిపారన్న చర్చలు సాగాయి. ప్రతి డివిజన్‌కు 4500 నుంచి 5500 ఓటర్లు ఉండేలా అధికారులు డివిజన్లను విభజించినట్లు తెలుస్తుండగా, అయితే పలు డివిజన్లల్లో దూర ప్రాంతాలకు చెందిన ఇండ్లను చేర్చినట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి ఫిర్యాదులు, తమ అభ్యంతరాలు తెలిపేందుకు ఇప్పటికే పలు పార్టీలకు చెందిన నాయకులు సిద్ధమయ్యారు.

## ఏనుగు దాడిలో రైతు మృతి

**చిత్తూరు, జూన్4, ( వెలుతురు)**

ఏనుగు దాడిలో రైతు మృతి చెందాడు. ఐరాల మండలం నాగవాండ్లపల్లి లో ఘటన జరిగింది. పొలం దగ్గర నిద్రిస్తున్న రైతు నాగరాజు పై గజరాజు అర్ధరాత్రి దాడి చేసింది. ఏనుగు దాడిలో ఘటనా స్థలం వద్దే రైతు నాగరాజు మృతి చెందాడు. నాగరాజు కుటుంబాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ పరామర్శించారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఏనుగుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలంటూ గ్రామస్తులకు ఎమ్మెల్యే సూచించారు. దారి తప్పి జనావాసాల్లోకి వస్తున్న ఏనుగులను తిరిగి అడవిలో పంపడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని అటవీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

# ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టలకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది. కుప్పంలో రూ.8.22 కోట్లు- వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి పై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళ దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలెబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# బీఆర్ ఎస్.. సెంటిమెంట్ ...




**మెదక్,, జూన్4, ( వెలుతురు)**

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సెంటిమెంటు చాలా ఎక్కువ. ఆయన హేతువాది అని ఎక్కడా చెప్పుకోలేదు. అయితే.. గియితే.. కమ్యూనిస్టు భావజాలం కొంత మేరకు ఉన్నా.. అవి ఆయన సెంటిమెంటుకు అడ్డం కూడా కాలేదు. నుదిటిన బొట్టు పెట్టినా.. ఎన్నికల సమయంలో యాగాలు చేసినా.. ఆయన సెంటిమెంటు స్పష్టంగా కనిపిస్తుంది. ఒక్క ఎన్నికల సమయం అనేకాదు.. అసలు ఆది నుంచి కూడా సెంటిమెంటుకు పెద్ద పీట వేశారు. ఏ కార్యక్రమం ప్రారంభించాలన్నా.. ఒకటికి రెండు సార్లు పండితులను మార్చి మార్చి ముహూర్తాలు ఫిక్స్ చేయించారన్న చర్చ కూడా గతంలో ఉంది. కాళేశ్వరం భూమి పూజకు కాకినాడ పండితులతోనే కాకుండా .. ఇతర రాష్ట్రాలకు చెందిన పండితులతోనూ ముహూర్తం పెట్టించారు. ఇక, ఏదైనా పథకం ప్రారంభించా లన్నా.. ఆయన ముహూర్త బలానికి పెద్దపీట వేస్తారు. ఇలా.. సెంటిమెంటుకు ప్రాధాన్యం ఇచ్చే కేసీఆర్ కు.. "బీ" అనే పదం కలిసి రావడం లేదా? అనే చర్చ సాగుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్రసమితిగా మార్చిన దరిమిలా.. టీఆర్ఎస్ కాస్తా.. బీఆర్ఎస్ అయింది. మరక మంచిదే అన్న యాడ్ ప్రకారం.. మార్పు మంచిదే అనుకుందాం. కానీ.. ఆ తర్వాత.. రాజకీయంగా జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనిస్తే.. టీ కాస్తా "బీ"గా మారిన తర్వాత.. కేసీఆర్ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. ఇది వాస్తవం. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటు చేశాక.. కేసీఆర్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. ఆయనను అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యేలా చేసింది. ఇక, 2022, అక్టోబరులో(రెండోసారి అధికారంలోకి వచ్చాక) టీఆర్ఎస్‌ను కాస్తా బీఆర్ఎస్ చేశాక.. అనతి కాలంలో జారు బండపై కుస్తీలు పట్టే పరిస్తితి ఏర్పడింది. మొత్తం వివరణ కన్నా.. కొన్ని కీలక పాయింట్లు చూస్తే.. కేసీఆర్ ఎంత వేగంగా గ్రాఫ్‌ను పోగొట్టుకున్నారో.. తెలుస్తుంది. అయితే.. ఇది బీఆర్ఎస్‌గా మార్పు జరిగిన తర్వాతే జరిగిన పరిణామం కాబట్టి.. కేసీఆర్‌కు 'బీ' అక్షరం కలిసి రాలేదన్న వాదన ఆయన వర్గంలో వినిపిస్తోంది.

బీఆర్ఎస్‌గా మారాక.. ఇలా.. ధమాల్!

1) బీఆర్ఎస్ ఏర్పడిన ఏడాది కాలంలోనే అధికారం కోల్పోయారు.
2) బీఆర్ఎస్‌తో జాతీయ రాజకీయాలు చేయాలని అనుకుని.. ప్రాంతీయ స్థాయికి పరిమితం అయ్యారు.
3) బీఆర్ఎస్ ఏర్పడ్డాకే.. రాజకీయ చిక్కులు మరిన్ని ఎక్కువై.. కుమార్తె కేసులో చిక్కుకుని.. జైలు బాటపట్టారు.
4) బీఆర్ఎస్ గా మార్పు చేశాక.. ఎన్నికలకు ముందు ఫోన్ ట్యాపింగ్ కేసు ఉచ్చులా మారింది.
5) బీఆర్ఎస్‌గా ఏర్పాటు చేసుకున్నాక.. తెలంగాణ సమాజంలో కేసీఆర్ 'దిగ్గజం' అనే టాక్ తగ్గుముఖం పట్టింది.
6) సొంత ఇంట్లోనే రాజకీయ కుంపటి ప్రారంభమైంది.
7) చిత్రం ఏంటంటే.. ఏడాది తిరిగే సరికి.. కేసీఆర్ కు ఆపరేషన్ చేయించాల్సి వచ్చింది.
8) పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను ప్రజలు స్వాగతించలేక పోయారు.
9) కన్న కూతురే కంట్లో నలుసుగా మారారు.

కొసమెరుపు.. ఇవన్నీ యాదృచ్ఛికాలో.. లేక కోరి చేసుకున్నవో.. ఏదైనా కూడా.. బీఆర్ఎస్ అనే పేరు మార్పు తర్వాత జరిగిన పరిణామాలు కావడంతో కేసీఆర్ అనుచరులు.. సెంటిమెంటుకు ముడిపెడుతున్నారు.

# ఆరోగ్య కేంద్రాల్లో సగం మందే ఉద్యోగులు

**హైదరాబాద్, జూన్4, ( వెలుతురు)**

హైదరాబాద్‌లో ఆరోగ్యకేంద్రాలు అనారోగ్యానికి గురయ్యాయి. సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో వెనుకడుగు వేస్తున్నాయి. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(యూపీహెచ్‌సీ) అత్యంత కీలకమైన మెడికల్ అధికారి పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. నాడి పట్టే వైద్యులు లేక పేదలకు నానా అవస్థలు తప్పడం లేదు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నవారే అదనపు సెంటర్లలో వైద్యసేవలందిస్తున్నారు. మరికొన్ని కేంద్రాల్లో ఏఎన్ఎంలే చికిత్సనందిస్తుండటం గమనార్హం. పేదవాడికి జబ్బుచేస్తే వెంటనే గుర్తుకొచ్చేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే. కేసీఆర్ పాలనలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు బస్తీ దవాఖానలు సైతం ఏర్పాటు చేసి పేదవాడి ఇంటి ముందే ఉచిత వైద్యం చేరవేశారు. జిల్లాలోని బస్తీవాసులు, పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలకు బస్తీ దవాఖానలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు నిరంతరం నాణ్యమైన వైద్యసేవలందించాయి. కానీ నేడు అవన్నీ సిబ్బంది కొరతతో స్వాగతం పలుకుతున్నాయి. హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలో మొత్తం 85 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో కేవలం 45 మంది మెడికల్ అధికారులే ఉండటం గమనార్హం. ఎనిమిది నెలల కిందట జరిగిన బదిలీల్లో హైదరాబాద్ జిల్లాలోని 40 మంది మెడికల్ అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇక్కడి నుంచి బదిలీ చేసిన రాష్ట్ర సర్కార్ బదిలీ కారణంగా ఏర్పడ్డ ఖాళీలను నింపడంలో




నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నది. ఈ కారణంగా ప్రస్తుతం ఒక్కో మెడికల్ అధికారి వారంలో మూడురోజులు విధులు నిర్వహిస్తున్న కేంద్రంలో, మరో మూడు రోజులు మెడికల్ అధికారి లేని సెంటర్‌కు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. దీని కారణంగా మెడికల్ అధికారులు అధిక పని ఒత్తిడికి గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి యూపీహెచ్‌సీలో కనీసం ఒక మెడికల్ అధికారి, ఒక ఫార్మసిస్ట్, ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఏఎన్ఎంలు విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లాలో కీలకమైన మెడికల్ అధికారి పోస్టులే ఖాళీగా ఉన్నాయి. రోగి ఆరోగ్య పర్యవేక్షణలో మెడికల్ అధికారి పాత్ర కీలకం. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, సాధారణ జ్వరం నుంచి వ్యాధి నిర్ధారణ వరకు పలు సమస్యలకు మందులు సూచించడం, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం వంటి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం, చిన్న చిన్న గాయాలకు చికిత్సలందించడం, పోషకాహారం, వ్యాధి నివారణపై సలహాలు అందించడంతో పాటు ఇతర సిబ్బందిని ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. సంబంధిత సెంటర్‌లో మెడికల్ అధికారి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల ఆ సెంటర్‌లో సరైన పర్యవేక్షణ కూడా కరవైపోతున్నది. రోగాలబారిన పడి వైద్య పరీక్షల కోసమని యూపీహెచ్‌సీలకు వచ్చే రోగులు మెడికల్ అధికారి లేకపోవడంతో సరైన వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారు. ఏఎన్ఎంలు ఇచ్చే మాత్రలు తీసుకొని నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఖాళీలను భర్తీ చేయాల్సిన రాష్ట్ర సర్కార్ నేటికి చర్యలు చేపట్టని కారణంగా పేదవాడు ప్రభుత్వ వైద్యమంటే వెనకడుగు వేస్తున్న వైనం నెలకొంది. తమ ప్రాంతంలో ఉన్న యూపీహెచ్‌సీలో ఖాళీలను భర్తీ చేయాలంటూ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?

- కాళేశ్వరం ఎక్కడ చూసి కట్టారో డాడీకి లెటర్ రాయాలి
- రాహుల్ దిగజారి మాట్లాడడం మానుకుంటే మంచిది
- బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్,జూన్4( వెలుతురు):**

అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్స్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్ లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతుబంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టీ వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# బీసీసీఐకి కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా

**ముంబై జూన్4( వెలుతురు):**



త్వరలో బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఆయన ఎవరో కాదు.. బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నాయకత్వ మార్పుకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా పేరు తెరపైకి వచ్చింది. అనుభవజ్ఞుడైన రాజకీయ వ్యూహకర్త, క్రికెట్ అడ్మినిస్ట్రేటర్ అయిన శుక్లా బోర్డు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు. భారత క్రికెట్ బోర్డు నిబంధనల ప్రకారం 70 ఏళ్లు దాటిన తర్వాత బీసీసీఐలో ఏ వ్యక్తి కూడా ఏ పదవిలో ఉండకూడదు..బీసీసీఐ ప్రస్తుత ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించారు. ఆయన ప్రారంభ జీవితం విద్యారంగం, జర్నలిజంపై ఉండేది. జర్నలిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన జనసత్తా, రవివర్ వంటి ప్రముఖ పబ్లికేషన్స్ లో పనిచేశారు. పదునైన రాజకీయ విశ్లేషణ, కమ్యూనికేషన్ స్కిల్స్ ఆయనను రాజకీయాల్లో కెరీర్‌కు సహజంగానే వెళ్లేలా చేశాయి.2000లో రాజీవ్ శుక్లా అధికారికంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదట్లో అఖిల భారతీయ లోక్ తాంత్రిక్ కాంగ్రెస్‌తో, ఆ తరువాత భారత జాతీయ కాంగ్రెస్‌లోకి వచ్చారు. అనతికాలంలోనే జాతీయ అధికార ప్రతినిధిగా, ఆ తర్వాత రాజ్యసభలో ఎంపీ వరకు ఎదిగారు.రాజీవ్ శుక్లా ఉత్తరప్రదేశ్ క్రికెట్ సంఘంలో కీలక వ్యక్తి. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌లో సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత బీసీసీఐ వైపు వచ్చారు. రాజీవ్ శుక్లా 2011లో ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ఛైర్మన్‌గా నియమితులయ్యారు. వివాదాల మధ్య 2013లో ఆయన తాత్కాలికంగా పదవి నుంచి వైదొలిగారు. చివరకు 2015లో మళ్లీ ఆ పదవిలోకి వచ్చారు. 2020లో బీసీసీఐ ఉపాధ్యక్షుడయ్యారు.బిన్నీ స్థానంలో శుక్లా అధ్యక్షుడిగా నియమితులైతే జనరల్ బాడీ, అపెక్స్ కౌన్సిల్ సమావేశాలన్నింటికీ ఆయన అధ్యక్షత వహించాల్సి ఉంటుంది. బీసీసీఐ ఆడిట్ చేసిన వార్షిక ఖాతాలు, ఇతర ఆర్థిక ప్రకటనలపై సంతకం చేయాల్సిన ముగ్గురు వ్యక్తులలో ఆయన ఒకరు అవుతారు.


## రాజీవ్ యువవికాస్ పథకం మరింత ఆలస్యం




**హైదరాబాద్, జూన్4( వెలుతురు):**

రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ అందజేయాల్సిన శాంక్షన్ లెటర్ల ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసింది. మరింత పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.తెలంగాణ రాజీవ్ యువ వికాసం స్కీమ్ మంజూరు పత్రాల అందజేత ప్రక్రియ వాయిదా పడింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన వివరాల ప్రకారం.. నేటి నుంచి జూన్ 9వ తేదీ వరకు లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్లను అందజేయాల్సి ఉంది. రూ. లక్షలోపు యూనిట్లకు ముందుగా ఇవ్వనున్నట్లు కూడా ప్రకటించింది. అయితే అనూహ్యంగా చివరి నిమిషంలో శాంక్షన్ లెటర్ల అందజేత ప్రక్రియపై సర్కార్ వెనక్కి తగ్గింది.రాజీవ్ యువ వికాసం స్కీమ్ కు భారీ దరఖాస్తులు వచ్చాయి. అన్ని జిల్లాల నుంచి కలిపి 16.22 లక్షల మంది అప్లికేషన్ చేసుకున్నారు. అనూహ్యమైన రీతిలో దరఖాస్తులు రావటంతో.. దరఖాస్తుల పరిశీలన విషయంలో ప్రభుత్వం పలు జాగ్రత్తలను చేపట్టింది. అన్ని కోణాల్లో దరఖాస్తుదారుడి వివరాలను సేకరించే ప్రయత్నం చేసింది. విడతలవారీగా శాంక్షన్ లెటర్లను అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ముందుగా రూ. లక్ష లోపు యూనిట్లను ఇచ్చేందుకు సిద్ధమైంది.భారీగా దరఖాస్తులు రావటంతో పరిశీలన ప్రక్రియ కాస్త ఇబ్బందిగానే కొనసాగింది. అయితే లబ్ధిదారుల ఎంపిక పక్కాగా ఉండాలని. అనర్హులకు దక్కవద్దనే అభిప్రాయాలు భారీగా వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని ప్రభుత్వంలోని మంత్రులు . సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. ఒక్క అనర్హుడికి కూడా స్కీమ్ అందవద్దని స్పష్టం చేశారు. ఈ అంశంపై మంత్రివర్గ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. దీంతో ఇవాళ చేపట్టాల్సిన మంజూరు పత్రాల జారీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడాల్సి వచ్చింది.జూన్ 5వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ఇందులో యువ వికాసం స్కీమ్ తో పాటు మరికొన్ని స్కీమ్ లపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు చివరి నిమిషంలో శాంక్షన్ లెటర్ల ప్రక్రియ వాయిదా పడటంతో పలువురు దరఖాస్తుదారులు నిరాశకు లోనయ్యారు.ఈ స్కీమ్ కింద ఈ ఏడాదికి 5 లక్షల మంది అర్హులను(లబ్ధిదారులను) ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీని కోసం రూ.6,250 కోట్ల నిధులను కేటాయించింది. కేబినెట్ భేటీ తర్వాత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముందుకుసాగటంతో పాటు శాంక్షన్ లెటర్లను అందజేసే అవకాశం ఉంది.

## ఉరి వేసుకుని ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె జూన్4( వెలుతురు):**

ఉరి వేసుకుని ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన మదనపల్లెలో బుధవారం ఉదయం వెలుగు చూసింది. మండలంలోని కొండా మద్రిపల్లె పంచాయతీ, సత్య సాయి కాలనీలో ఉంటున్న చింతాకుల రెడ్డప్ప కొడుకు శ్రీనివాసులు(27), ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తుంటాడు. కుటుంబ సమస్యల కారణంగా ఉరి వేసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. బాధితున్ని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి, చికిత్సలు అందించినా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో రుయాకు తరలించారు.

# ప్రతిఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని

- **యోగాసనాలను ప్రపంచమంతా అనుసరిస్తోంది**
- **15వరోజు యోగాంధ్రలో కలెక్టర్ లక్ష్మీశ**

**విజయవాడ, జూన్4( వెలుతురు):**



భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తోందని.. ఇది మన దేశానికి గర్వకారణమని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా 15వ రోజు బుధవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్‌శాఖ, జిల్లా అధికార యంత్రాంగ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, పెన్షనర్లతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు- వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీ-ఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం వేలాదిమంది శిక్షకులను ఏర్పాటు- చేసిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో రుజువైందని పేర్కొన్నారు. యోగా సాధనతో శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. రోజువారి జీవితంలో చేసే ప్రతి పనిని మరింత ఉత్తేజంగా చేసేందుకు యోగా సాధన ఒక మంచి అవకాశమన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు- వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఈగల్ టీ-మ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలిసీతెలియని వయసులో కొందరు యువతీయువకులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని.. వారిని అలాంటి దురలవాట్ల నుంచి దూరం చేసేందుకు, డ్రగ్స్ రహిత రాష్ట్రం సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు.

# తెలుగు రాష్ట్రాల్లో జామాతేలు..

**హైదరాబాద్, జూన్4( వెలుతురు):**



అటు ఆంధ్ర, ఇటు తెలంగాణలో ఒకటే పేరు అది అనిల్... జామాత దశమ గ్రహం..అంటారు..యాదృచ్ఛికమే గాని...రెండు చోట్ల అదే పేరు తెరపైకి వచ్చింది. వైఎస్ షర్మిల భర్తపేరు బ్రదర్ అనిల్. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భర్తపేరు అనిల్‌కుమార్. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ప్రముఖమైన ఈ ఇద్దరు మహిళల భర్తల పేర్లు 'అనిల్' కావడం ఒక ఆసక్తికరమైన యాదృచ్ఛికం. ఈ పేరు వారి జీవితంలోని ఇబ్బందులకు కారణమా అనే ప్రశ్న సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.అనిల్' అనే పేరు సంస్కృతం నుండి ఉద్భవించింది, ఇది "వాయు దేవుడు" లేదా "గాలి" అని అర్థం. హిందూ సంప్రదాయంలో, పేరు



ఎంపిక జన్మ నక్షత్రం, రాశి, జాతకంతో సంబంధం కలిగి ఉంటుంది. జ్యోతిషశాస్త్రంలో, 'అనిల్' స్వేచ్ఛ, చైతన్యం, శక్తిని సూచించే శుభప్రదమైన పేరుగా పరిగణించబడుతుంది. ఈ పేరు మొదటి అక్షరం 'అ' కొన్ని నక్షత్రాలకు (ఉదాహరణకు, అశ్విని, కృత్తిక) అనుకూలంగా ఉంటుంది. కానీ దీని శుభాశుభ ప్రభావం వ్యక్తి జాతకంపై ఆధారపడి ఉంటుంది. జ్యోతిష్యంలో, ఒక పేరు వల్ల జీవితంలో సవాళ్లు రావడం అనేది గ్రహ స్థితులు, దశలు, కర్మ ఆధారంగా ఉంటుంది, కానీ 'అనిల్' పేరు సాధారణంగా ప్రతికూల సూచనలతో ముడిపడి ఉండదు. అందువల్ల షర్మిల, కవిత ఇబ్బందులకు ఈ పేరు కారణమని ఊహించడం జ్యోతిషశాస్త్ర ఆధారంగా సమర్థనీయం కాదు.వైఎస్ షర్మిల, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి కుమార్తె, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తన అన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో విభేదాల తర్వాత, వైఎస్సార్ తెలంగాణ పార్టీ పెట్టారు. ఆదరణ రాకపోవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి సొంత రాజకీయ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికలలో ఆమె కడప నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, విజయం



సాధించలేకపోయారు.షర్మిల భర్త అనిల్ కుమార్, ఒక క్రైస్తవ ప్రచారకుడు, ఆమె రాజకీయ నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు కొన్ని సోషల్ మీడియా పోస్టులు సూచించాయి. ఉదాహరణకు, బయ్యారం గనుల వివాదంలో అతని పేరు వివాదాస్పదంగా మారింది, కానీ ఇవి ఎక్కువగా ఆరోపణలు మాత్రమే. షర్మిల సవాళ్లు రాజకీయ పోటీ, కుటుంబ విభేదాలు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆమె స్థానం కోసం పోరాటం నుండి ఉద్భవించాయి. ఈ సమస్యలకు 'అనిల్' పేరుతో సంబంధం లేదని స్పష్టమవుతుందికల్వకుంట్ల కవిత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుమార్తె, భారత రాష్ట్ర సమితి నాయకురాలిగా గుర్తింపు పొందారు. 2024లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆమె అరెస్టు రాజకీయంగా వివాదాస్పదమైంది. ఈ కేసు కేంద్ర ఏజెన్సీలైన ఈడీ మరియు సీబీఐ దర్యాప్తులతో ముడిపడి ఉంది, ఇది బీఆర్ఎస్ పార్టీ రాజకీయ స్థితిని బలహీనపరిచింది. అదనంగా, ఆమె తన సోదరుడు కేటీఆర్‌తో కొన్ని రాజకీయ విభేదాలను ఎదుర్కొన్నట్లు గీలోని కొన్ని చర్చలు సూచిస్తున్నాయి. కవిత భర్త అనిల్ దేవ్ ఈ వివాదాలలో ప్రత్యక్షంగా ప్రమేయం లేనప్పటికీ, ఆమె సవాళ్లు రాష్ట్ర రాజకీయ ఒడిదొడుకులు, చట్టపరమైన ఒత్తిడులు పార్టీలో ఆమె పాత్రకు సంబంధించినవి. 'అనిల్' పేరు ఈ సమస్యలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టమవుతుంది.షర్మిల, కవిత భర్తల పేరు 'అనిల్' కావడాన్ని ఒక యాదృచ్ఛికంగా గుర్తించి, ఈ పేరు వారి ఇబ్బందులకు కారణమా అని ప్రశ్నించాయి. ఈ చర్చలు ఎక్కువగా హాస్యాస్పదంగా లేదా ఊహాగానాలుగా ఉన్నాయి, కానీ ఇవి వాస్తవ ఆధారాలపై ఆధారపడవు. "అనిల్ అనే పేరు షర్మిల, కవితలకు శాపంగా మారిందా?" అని సరదాగా ప్రశ్నించగా, మరొక పోస్ట్ ఈ ఇద్దరు మహిళల రాజకీయ సవాళ్లను వారి భర్తల ప్రభావంతో ముడిపెట్టింది. అయితే, ఈ ఆలోచనలు వాస్తవికత కంటే ఊహాజనితమైనవి. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా చురుకైన మహిళలు ఎదుర్కొనే సవాళ్లు తరచూ కుటుంబ నేపథ్యం, సామాజిక అంచనాలు, రాజకీయ పోటీతో ముడిపడి ఉంటాయి. షర్మిల, కవిత ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాల నుండి వచ్చినవారు, కానీ వారి సొంత గుర్తింపు సాధించడం కోసం పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంలో, వారి భర్తల పేరు 'అనిల్' కావడం కేవలం యాదచ్ఛికం మాత్రమే, మరియు ఈ పేరు వారి సవాళ్లకు కారణమని భావించడం ఆధార రహితం.జ్యోతిషశాస్త్రంలో, ఒక వ్యక్తి జీవితంలో సవాళ్లు గ్రహ స్థితులు, దశలు, వ్యక్తిగత కర్మపై ఆధారపడతాయి, కానీ పేరు ఒక్కటే ఈ సవాళ్లకు కారణం కాదు. అదే సమయంలో, సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి చర్చలు తరచూ రాజకీయ ఉద్దేశాలతో లేదా హాస్యం కోసం జరుగుతాయి. షర్మిల, కవిత విషయంలో, వారి సవాళ్లు రాజకీయ ఒత్తిడులు, చట్టపరమైన సమస్యలు, మరియు కుటుంబ డైనమిక్స్ నుండి ఉద్భవించాయి, 'అనిల్' అనే పేరు నుండి కాదు

# అమెరికా వర్సెస్ చైనా

- **మిక్కీ మౌస్ లలో నేతల వ్యవహారం**

**న్యూఢిల్లీ, జూన్4( వెలుతురు):**



చైనా ఆర్థిక, సాంకేతిక వ్యూహాలు అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించినవి. దక్షిణ చైనా సముద్రం, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ వంటి చర్యలు ఈ లక్ష్యంలో భాగం. అయితే, అమెరికా ఆంక్షలు, ఇండో-పసిఫిక్ ఒప్పందాలు చైనాకు సవాళ్లుగా నిలిచాయి. చైనా ఆఫ్రికాలో వాణిజ్య ఆధిపత్యం సాధించినప్పటికీ, పూర్తి విజయం సాధించలేకపోయింది, త్రిశంకు స్వర్గంలా మధ్యలో నిలిచిపోయింది.బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు కొత్త కరెన్సీ లేదా చెల్లింపు విధానం కోసం చర్చించాయి. 2024లో రష్యా 'ది యూనిట్' అనే బంగారం ఆధారిత కరెన్సీని ప్రదర్శించినప్పటికీ, ఇది అమలులోకి రాలేదు. చైనా-ఇండియా విభేదాలు, ఏకీకృత బ్యాంకు లేకపోవడం వంటి సమస్యలు ఈ ప్రయత్నాన్ని అసాధ్యం చేశాయి. డాలర్ ఇప్పటికీ 58% గ్లోబల్ రిజర్వ్‌లలో ఆధిపత్యం చెలాయిస్తోంది.చైనా దక్షిణ చైనా సముద్రంలో 2016లో PCA తీర్పును తిరస్కరించడం ద్వారా అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని విమర్శలు ఎదుర్కొంది. ఈ తీర్పు చైనా చర్యలను నియంత్రించలేకపోయింది, ఇది చైనా యొక్క 'సినోసెంట్రిక్' లక్ష్యాలను కొనసాగించేలా చేసింది. ఈ వైఫల్యం చైనా అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను సూచిస్తుంది.చైనా యొక్క భౌగోళిక రాజకీయ లక్ష్యాలు అమెరికాతో పోటీ, బ్రిక్స్ కరెన్సీ, చట్టపరమైన సవాళ్లు పాక్షిక విజయాలు, పాక్షిక వైఫల్యాలతో త్రిశంకు స్వర్గంలా నిలిచిపోయాయి.

**ఇండో-పసిఫిక్‌లో చైనా దూకుడు..**

తైవాన్‌ను చైనా తన భూభాగంలో భాగంగా పరిగణిస్తుంది. అయితే తైవాన్ తనను స్వతంత్ర దేశంగా చూస్తోంది. ఈ అంశం దశాబ్దాలుగా చైనా-తైవాన్ మధ్య, అలాగే చైనా-అమెరికా మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. పీట్ హెగ్సెత్ తన ప్రసంగంలో చైనా తైవాన్ చుట్టూ సముద్ర జలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవలి సంవత్సరాల్లో, చైనా తైవాన్ సమీపంలో సైనిక విన్యాసాలు, యుద్ధ విమానాల రాకపోకలను పెంచింది. ఇది ఈ ప్రాంతంలో భద్రతా ఆందోళనలను పెంచింది. ఉదాహరణకు, 2024లో చైనా తైవాన్ సమీపంలో రికార్డు స్థాయిలో సైనిక విన్యాసాలు నిర్వహించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారమని, ఇందులో విదేశీ దేశాల జోక్యం అనవసరమని స్పష్టం చేశారు. ఈ స్పందన చైనా "ఒకే చైనా" విధానాన్ని గట్టిగా నొక్కి చెబుతుంది, ఇది తైవాన్‌ను తమ భూభాగంగా చూసే వైఖరిని ప్రతిబింబిస్తుంది.ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు కేవలం తైవాన్‌కే పరిమితం కాదు. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఏకపక్ష చర్యలు, ద్వీపాల నిర్మాణం, సైనికీకరణ వంటివి ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా వంటి దేశాలతో వివాదాలకు దారితీశాయి. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ భౌగోళిక వివాదాలను ప్రస్తావిస్తూ, చైనా ఈ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. చైనా యొక్క "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్" (BRI) ద్వారా ఆర్థిక, వాణిజ్య ఒత్తిళ్లను కూడా ఈ ప్రాంతంలోని దేశాలపై చైనా చేస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, హెగ్సెత్ పనామా కాలువపై చైనా ఆధిపత్య ప్రయత్నాలను ప్రస్తావించారు. చైనా లాటిన్ అమెరికాలో తన ప్రభావాన్ని పెంచుకోవడానికి పనామా కాలువను ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చైనా యొక్క ఆర్థిక, సైనిక విస్తరణ వైఖరిని ఎదుర్కోవడానికి అమెరికా తీసుకుంటున్న చర్యలను సూచిస్తాయి.చైనా దూకుడును అడ్డుకోవడానికి అమెరికా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన సైనిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేస్తోంది. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ ప్రాంతంలోని మిత్ర దేశాలైన జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, భారతదేశం వంటి దేశాలతో సహకారాన్ని పెంచడం, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా నాయకత్వంలో ఏర్పడిన సహకారం మరింత బలపడుతోంది. ఈ కూటమి చైనా యొక్క ఆధిపత్య ధోరణులను అడ్డుకోవడానికి కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక శిక్షణను కొనసాగిస్తోంది, ఇది చైనాకు కోపం తెప్పిస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక సంబంధాలను నిలిపివేయాలని హెచ్చరించారు. "నిప్పుతో ఆడుకోవద్దు" అనే వ్యాఖ్య చైనా యొక్క గట్టి వైఖరిని, ఈ అంశంలో ఎట్టి రాజీ లేని స్థితిని సూచిస్తుంది. ఈ ఉద్రిక్తతలు భవిష్యత్తులో సైనిక ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా-చైనా మధ్య ఈ ఉద్రిక్తతలు కేవలం రాజకీయ, సైనిక సమస్యలకే పరిమితం కాక, ఆర్థిక, వాణిజ్య రంగాలపై కూడా ప్రభావం చూపవచ్చు. చైనా ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య ఆంక్షలు ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేయవచ్చు. అదే సమయంలో, అమెరికా యొక్క సైనిక బలోపేతం, మిత్ర దేశాలతో సహకారం ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు కీలకం.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ

## లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు– సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు–కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.



# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు– సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు– దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు– మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు– జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.




# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

## నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్

అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు– నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు– ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.




# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

## పారితోషికంలో సగం రిటర్న్

సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు– కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు–కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు–లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు–డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.




# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే

## విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతు న్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.



# దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సీరిస్

## పవర్‌ఫుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ– వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు–న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు– పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.



# విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

- అరాచక పాలనపై ప్రజల విజయానికి ఏడాది
- ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి



**అమరావతి,జూన్4( వెలుతురు):**
2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# ప్రజా విప్లవంలో కొట్టుకుపోయిన నియంత

- ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు
- ఏడాది పాలనపై చంద్రబాబు ట్వీట్



**అమరావతి,జూన్4( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజని అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో సరిగ్గా ఏడాది గడించింది. ఈ సందర్భంగా సీఎం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. జూన్ 4.. ప్రజా తీర్పు దినం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టు-కుపోయిన రోజు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు' అని ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి.. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్' అని సీఎం రాసుకొచ్చారు.

# పాము కాటుకు ఒకరు మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం

**ఇచ్ఛాపురం, జూన్4( వెలుతురు):**
శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పట్టణ పరిధి అమీన్ సాహెబ్ పేటలో ఘోర సంఘటన చోటు చేసుకుంది. పాము కాటుకు గురై ఒకరు మృతి చెందగా ఇద్దరు పరిస్థితి విషమంగా వుంది. వేసవి కావడంతో తలుపులు తెరిచి నిద్రిస్తున్న వ్యక్తులకు పాము కాటేయడం తో తనగాన పూజ (27)మృతి చెందింది. వంజరన జయరాం(10), గీత కృష్ణవేణి (17) పరిస్థితి విషమంగా మారింది. . పాము కాటేయడంతో ఒక్కసారిగా వారంతా అపస్మారక స్థితికి వెళ్లిపోవడంతో బంధువులు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బరంపురం పెద్ద ఆసుపత్రికి తీసుకుపోయారు. మార్గమధ్యంలో తలగాన పూజ అంబులెన్స్ లోనే మృతి చెందింది.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

- కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
- గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత



**జోగులాంబ గద్వాల,జూన్4( వెలుతురు):**
ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

- ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం



**హైదరాబాద్,జూన్4( వెలుతురు):**
తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు.

కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

- రాక్షస పాలనకు చరమగీతంపాడిన రోజు
- ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రుల వ్యాఖ్య

**అమరావతి,జూన్4( వెలుతురు):**
జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ఇవ్వని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు- తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.













Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com